ఉద్యోగస్తులు సమయపాలన పాటించి మంచి సేవలు అందించాలి

● జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



నవతెలంగాణ వికారాబాద్ కలెక్టరేట్

జిల్లా అధికారి స్థాయి నుండి అటెండర్ వరకు ప్రతి ఒక్క ఉద్యోగి పద్ధతి ప్రకారంగా సమయపాలన పాటించి మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:20 గంటలకు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి యాక్సెస్ కార్డు ద్వారా బయోమెట్రిక్ సిస్టంను ప్రారంభించారు. ఈ మాసం జీతం అటెండెన్స్ యాప్ ఆధారంగా చెల్లించబడతాయని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

'వంటగ్యాస్ ధరలు తగ్గించాలి'



నవతెలంగాణ-మియాపూర్

కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకో వాలని ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదంశెట్టి రమేష్ డిమాండ్ చేశారు. మియాపూర్ చౌరస్తాలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇష్టానుసారంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచుతుందన్నారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అంగడి పుష్ప మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా పేదలు ఇబ్బందులు పడు తున్నరని అన్నారు. గ్యాస్ ధరలు పెరగడంతో మరింత భారం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఇ.దశరథనాయక్, తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, మియాపూర్ డివిజన్ కార్యదర్శి కన్నా శ్రీనివాస్, సభ్యులు చందర్, కె.జయలక్ష్మి, లక్ష్మి, జి.లలిత, జి శివాని, ఎం.రాణి, తుడుం పుష్పలత, అమీనా బేగం, అప్సర బేగం, జంగన్న, ఇసాక్, గాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ రేట్లను వెంటనే తగ్గించాలని ఆందోళన



నవతెలంగాణ-మియాపూర్

కేంద్ర ప్రభుత్వం వరుసగా గ్యాస్ రేటు పెంచుతూ పేదల భారం వేస్తుందని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మియాపూర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్వర్ షరీఫ్, కిరణ్, చంద్రిక, రోజా, మహేందర్, ఖాజా, రఘు నాథ్ రావు, వజీర్ , జంగిర్ , శ్రీధర్, రాణి, స్వరూప, దయానంద్, రాజేష్, హన్మంతరావు, స్వామి నాయక్, తిరుపతి, సంతోష్, శివ, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం

● వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆరోపించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్లకు వత్తాసు పలుకుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. పేదలను ఇబ్బందులకు గురిచేస్తోంద న్నారు. గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-రాజేంద్రనగర్



అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని హైదర్‌గూడ సెక్టార్ అధ్యక్షురాలు ఇందిరా అన్నారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద జరిగిన అంగన్‌వాడీల మహా ధర్నాకు హైదర్‌గూడ నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత కొంతకాలంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపో వడం దారుణమని అన్నారు. తమతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకొని.. వారికి కనీస వేతనాలు కూడా ఇవ్వడం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి షమీం బేగం, మంజుల, పద్మ, శోభ, విజయ, అనిత, రాధా పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలి

● ఐసీడీఎస్‌కు రక్షణ కల్పించాలి
● కనీస వేతనం ఇవ్వాలి
● మా బతుకులకు భరోసా ఇచ్చేవరకు కదిలేది లేదు
● నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలి : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్
● రోడ్డెక్కిన అంగన్‌వాడీలు
● సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టిన అంగన్‌వాడీలు



నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

సుప్రీం కోర్టు తీర్పును అమలు చేస్తూ అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ అంగన్‌వాడీలను పిలిచి బువ్వపెట్టి అంగన్‌వాడీ వర్కర్స్‌ను టీచర్లుగా గుర్తిస్తున్నామని చెప్పి ఏండ్లు గడుస్తున్నా నేటికి అమలు చేయకపోవడం సిగ్గుచేటనీ ఆయన విమర్శించారు. మూడు రోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టుల ఎదుట సమ్మె చేపట్టిన అంగన్‌వాడీలు శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజ్యలక్ష్మి, కవితలు అధ్యక్షతన ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులను పట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఐసీడీఎస్‌ను పరిరక్షించాలి, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి అంగన్‌వాడీలను ఆదుకోవాలి, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి, 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి.. కార్మికుల హక్కులను కాపాడాలని దిక్కులు పిక్కటిల్లేలా పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు. కలెక్టర్ రావాలి తమ బతుకులకు భరోసానివ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు నినాదాలతో కలెక్టర్ ప్రాంగణం హోరెత్తించారు. అనంతరం స్త్రీ- శిశు సంక్షేమ శాఖ అధికారినికి వినతి పత్రం అందజేసి తమ గోడు వెల్లబుచ్చుకున్నారు. దీనికి స్పందించిన అధికారిని స్థానికంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ ఐసీడీఎస్ వ్యవస్థను కనుమరుగు చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. స్త్రీ, శిశుసంరక్షణ కోసం పని చేస్తున్న ఐసీడీఎస్‌కు నిధులు కుదించడమే ఇందుకు నిదర్శనమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని తమ స్వప్రయోజనాలకు ఉపయోగిస్తూ.. దేశ సంపదను తమ అనుచరులకు దోచి పెడుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రజా సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీల సమస్య ఏ ఒక్కటి పరిష్కరించింది లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఐసీడీఎస్ బడ్జెట్‌ను 60 శాతానికి తగ్గించారన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల వేతనాలతో పాటు ఐసీడీఎస్ ద్వారా పేద ప్రజలకు అందుతున్న సేవలకు తీవ్ర అంతరాయం కల్గుతుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానంతో ప్రీ స్కూలింగ్ విధానాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందన్నారు. దీంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంగన్‌వాడీలను ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. 45 ఏండ్లుగా పని చేస్తున్న అంగన్‌వాడీలకు నేటికీ గుర్తింపు కార్డు లేదన్నారు. రాష్ట్రం ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్‌ను టీచర్లుగా గుర్తించి.. టీచర్స్ వేతనం ఇవ్వాలన్నారు. సీఎం కేసీఆర్ గతంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేని పక్షంలో భవిష్యత్‌లో పెద్ద ఎత్తున్న ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజునాయక్, చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్, కిషన్, కార్యదర్శులు సాయిబాబు, దేవేందర్, కుర్మయ్య, రవికుమార్, సీఐటీయూ నాయకులు కృష్ణ, బుగ్గరాములు, ఎల్లేష్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మాణిక్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

● టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య
● పలు పాఠశాలల్లో ప్రచారం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఉపాధ్యాయ ఉద్యమంలో 40 ఏండ్ల ఎలాంటి పైరవీలు చేయకుండా ఉపాధ్యాయ వర్గానికి భరోసా ఇచ్చే క్రియాశీలక పాత్రను పోషించిన పాపన్నగారి మాణిక్‌రెడ్డిని శాసన మండలికి పంపించాల్సిన అవసరం ఉందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అన్నారు. శేరిలింగంపల్లి మండలంలోని దర్గ, కాజగూడ, గచ్చిబౌలి, మాదాపూర్, నవోదయ విద్యాలయం, తదితర పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో ఉపాధ్యాయ నేతగా ఉండే, ప్రశ్నించే గొంతుక అయిన పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి సంఘాలు నిర్వహించే ఉద్యమానికి మాణిక్‌రెడ్డి తోడుగా ఉంటారని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలు చదువుకునే ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తారని తెలిపారు. ప్రశ్నించే గొంతుకలు మండలిలో ఉండాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటప్ప, శేరిలింగంపల్లి మండల అధ్యక్షులు ఆర్.మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి మేకల నర్సింలు, ఉపాధ్యక్షులు కనిగిరి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

స్వీయ జాగ్రత్తలు తీసుకుంటే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చు

● డీసీపీ జగదీశ్వర్ రెడ్డి
● అగ్ని ప్రమాదాలపై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

ప్రతి ఒక్కరూ విధిగా స్వీయ జాగ్రత్తలు తీసుకుంటే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గా కన్వెన్షన్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. వేసవి వచ్చిందంటే కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాల్లో తరచూ అగ్ని ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకున్నకుంటున్నాయని తెలిపారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాల్లో అతి చిన్న కంపెనీల నుంచి భారీ పరిశ్రమల వరకు తమ ఉత్పత్తులను రాష్ట్రాలకే కాకుండా ఇతర దేశాలకు కూడా సరఫరా చేస్తున్నారని అన్నారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాల్లో ఏ పరిశ్రమ యజమాని ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించకపోవడం దారుణమన్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత ఆలోచించడం కంటే జరగక ముందే నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. కచ్చితంగా ప్రతి పరిశ్రమలో అందులో తయారయ్యే వస్తువులు ఉపయోగించే పదార్థాల గురించి విషయాలను నోటీస్ బోర్డ్‌లో రాసి ఉంచాలని అన్నారు. అదేవిధంగా అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే ఆర్పడానికి ప్రాథమికంగా నీరు ఫైర్ సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కంపెనీ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ సిబ్బంది వచ్చేలోపు మంటలను ఏ విధంగా అదుపులోకి తీసుకొని రావాలో ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలన్నారు. కంపెనీలో పనిచేసే కార్మికులు చిన్న, చిన్న రూముల్లో నివసిస్తున్నారని, ఎట్టి పరిస్థితిలో కంపెనీలో కార్మికులు నివసించొద్దని తెలిపారు. అనంతరం ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి ఎలా తీసుకురావాలో ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాపిస్తే ఇలా అదుపులోకి తీసుకురావాలో ఫైర్స్ సిబ్బంది చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గంగాధర్, సీఐ మధు, ఫైర్ సేఫ్టీ అధికారులు జగన్మోహన్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



డబ్బుతో ఉడాయించిన రియల్ ఎస్టేట్ బ్రోకర్

● అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు
● నిందితుని నుంచి రూ.80 లక్షలు స్వాధీనం



నవతెలంగాణ - శంషాబాద్

రియల్ ఎస్టేట్ బ్రోకర్ డబ్బుతో ఉడాయించి పట్టుబడిన ఘటన శంషాబాద్ జోన్ డీసీపీ పరిధిలో శుక్రవారం జరిగింది. శంషాబాద్ జోన్ డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని థానే జిల్లా బీవాండికి చెందిన కొక్కుల రవి గురువారం శంషాబాద్ ఆర్.జి ఎయిర్ పోర్టు నుంచి తనతో పాటు ఉన్న వ్యక్తులను మరిపించి రూ.80 లక్షల నగదుతో పారిపోయాడు. నగదుతో పాటు ఘట్‌కేసర్ టోల్ ప్లాజా వద్ద పట్టుబడ్డాడు. ఫిర్యాదుదారుడు విజయ్ కుమార్, శ్రీధర్ అనే వ్యక్తి ఒక మధ్యవర్తి సంతోష్ కుమార్ ద్వారా ప్లాట్లు కొనుగోలు చేసే ఉద్దేశ్యంతో అతనిని సంప్రదించారు. అసలు ఓనర్ నాగ కిషోర్, మరో ఇద్దరు తమ ప్లాట్ల 4 ప్లాట్లు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారని ఫిర్యాదుదారుని అతను ఒప్పించాడు. అడ్వాన్స్‌గా వారి నుంచి రూ.20 లక్షల చెక్కు తీసుకుని నగదులోకి మార్చుకున్నాడు. తరువాత డబ్బు ఇచ్చిన తర్వాత ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం అడుగుతున్నప్పుడు అతను భూ యజమానులు బిజీగా ఉన్నారని చెప్పేవాడు. ఈ నెల 02న నిందితుడు ప్లాన్ చేసి ఓనర్లు ఫ్లైట్‌లో వస్తున్నారని చెప్పి ఫిర్యాదుదారుని రిజిస్ట్రేషన్ కోసం నగదుతో రమ్మని అడిగాడు. దీని ప్రకారం హైదరాబాద్ లోనీ షేక్‌పేట్ ఓయూ కాలనీలో నుంచి శ్రీధర్, విజయ్ కుమార్ కలిసి రూ.80 లక్షలు సేకరించి, నిందితుడితో పాటు భూమి యజమానిని స్వీకరించడానికి ఆర్‌జీఐ విమానాశ్రయానికి వచ్చారు. కొంత సమయం తర్వాత భూమి యజమాని రాక కోసం ఎదురుచూస్తూ టీ, స్నాక్స్ కోసం వారు శంషాబాద్‌కు వచ్చారు. నిందితుడు ఎంహెచ్-04-కేఆర్ -0483 ఎర్టిగా ఎక్స్‌ఎల్-6 కారులో డబ్బును పెట్టారు. ఫిర్యాదుదారుతో పాటు ఇతరులు కారు దిగినప్పుడు, కారును పక్కన పెట్టే నెపంతో నిందితుడు హఠాత్తుగా సంఘటన స్థలం నుంచి పారిపోయాడు. ఈ ఘటనతో దిగ్భ్రాంతి చెందిన బాధితుడు ఆర్‌జీఐఏ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు వెంటనే అన్ని మార్గాలను అప్రమత్తం చేశారు. ఓఆర్ఆర్ టోల్ గేట్ సిబ్బంది, ఎస్ఓటీ రాజేంద్రనగర్, సీసీఎస్ శంషాబాద్, రాచకొండ పోలీసుల సమన్వయంతో ఆర్‌జీఐఏ పోలీసులు నేరస్తుడిని పట్టుకున్నారు. అతని నుంచి రూ.80 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కేవలం మూడు గంటల్లో కేసును పోలీసులు చేదించారు. అతి తక్కువ సమయంలో ఆస్తిని, నేరస్తున్ని పట్టుకోవడంలో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందిని డీసీపీతోపాటు ఉన్నతాధికారులు అభినందించారు. పోలీసులు నిదితున్ని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

6న లేబర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలి

● కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మార్చి 6న జరిగే లేబర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్ అన్నారు. శుక్రవారం కాటేదాన్ చౌరస్తాలో కార్మికులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిస్మెంట్ కనీస వేతనాలు వెంటనే సవరించాలి, ఫైనల్ చేసిన నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు రంగాల జీవోలను జీవో నెంబర్ 21 22 23 24 25లను గెజిట్ చేయాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి ఫిక్స్ చేయాలి, వారానికి ఐదు రోజులు పని దినాలుగా నిర్ణయించాలి, కాంటాక్ట్ కార్మికులకు చట్టబద్ధత సౌకర్యాలు పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, బోనస్ గ్రావిటీ లాంటి వసతులు తదితర డిమాండ్లు పరిష్కరించాలని కమిషన్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహిసున్నామని చెప్పారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని ప్రతి కార్మికుడు విధిగా పాల్గొని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచిన్, ప్రవీణ్, దత్తు, రాహుల్, రాజు,టి వెంకటేష్ గౌడ్, రమేష్, ఈశ్వర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తప్పులు చేసే ఆస్కారం రావొద్దు

● మున్సిపాలిటీలలో సోమవారం ప్రజావాణి
● అటెండెన్స్ యాప్ తప్పనిసరి
● వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

నవతెలంగాణ వికారాబాద్ కలెక్టరేట్

తప్పులు చేసే ఆస్కారం రావొద్దని, తల దించుకునేలా ఉండకూడదని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పట్టణ ప్రగతి, పారిశుధ్యం, విద్యుత్తు, తాగునీరు, అటెండెన్స్ యాప్‌లపై అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టాలని అన్నారు. సిబ్బందిలో స్పష్టమైన మార్పు రావాలని, ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా మున్సిపల్ సిబ్బందితో పనులు చేయించాలని, పనిచేయని వారిని తొలగిస్తామని హెచ్చరించారు. పట్టణ ప్రగతిలో చేపట్టిన పనులన్నింటినీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. హరితహారంలో పెట్టిన మొక్కలకు పాదులు తీసి ఎప్పటికప్పుడు నీరు పోయాలని తెలిపారు. మున్సిపాలిటీలో తాగునీరు, విద్యుత్తు, పారిశుధ్యం పనులను మార్చి 20లోపు పక్కగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రతీ సోమవారం



మున్సిపాలిటీలలో ప్రజావాణి

మున్సిపాలిటీలలో సోమవారం ప్రజావాణిని నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా వినాలని, తమ పరిధిలో పని జరగకుంటే ఎక్కడ జరుగుతుందో సూచించాలని కలెక్టర్ తెలిపారు. సమస్య తీవ్రతను బట్టి అధికారులు స్పందించాలని సూచించారు. ప్రజావాణిలో తప్పనిసరిగా మున్సిపల్ కమిషనర్లు ఉదయం 10:30 నుండి 2 గంటల వరకు ఉండి ఫిర్యాదులను స్వీకరించాలని, వాస్తవికంగా ఉంటే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. మే 31 లోపు సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డుల పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. అటెండెన్స్ యాప్‌ను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయ సిబ్బందిలో స్పష్టమైన మార్పు రావాలనే ఉద్దేశంతో యాప్‌ను తీసుకొచ్చామన్నారు. కార్యాలయ సమయాల్లో ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు



అంత్యక్రియలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-కుల్కచర్ల

మండల కేంద్రంలోని అంగడి బజార్ 13వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన ఎండీ షమీం కూతురు ఫాతిమా శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోలసని భీమ్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు టీఎస్ ఆంజనేయులు ముదిరాజ్ శుక్రవారం ఆ కుటుం బాన్ని పరామర్శించి అంత్యక్రియల ఖర్చులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఎంపీటీసీ సి హెచ్ ఆనందం, వార్డు సభ్యుడు మోత్కూర్ వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ్మలి రామచంద్రయ్య, కార్యకర్తలు ఆంజనేయులు, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలిచే ఏకైక పార్టీ బీఆర్ఎస్

ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



నవతెలంగాణ-బంట్వారం

బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శుక్రవారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని రాళ్ళగుడుపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మొల్లని రత్నయ్య కుటుంబసభ్యులకు ప్రమాద బీమా రెండు లక్షల చెక్కును ఎమ్మెల్యే కార్యకర్త ఇంటికి వెళ్లి అందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి



- బీఆర్ఎస్ నాయకుల నిరసనలు

నవతెలంగాణ-బంట్వారం

బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను, నిత్యావసర ధరలకు వ్యతిరేకిస్తూ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆదేశానుసారం కేంద్రంలోని శుక్రవారం మోమిన్‌పేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు డి.వెంకట్ ఆధ్వర్యంలో మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బస్సును ఆపి నినాదాలు చేస్తూ మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మ న్ శ్రీకాంత్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు, హరిశంకర్, అంజయ్య, మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు కుషాల్, శివ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకుల ధర్నా



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాము నాయక్ అన్నారు. శుక్రవారం బషీరాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర బీఆర్ఎస్ నాయకులు గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అనంతరం మోడీ దిష్ట బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట రామిరెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జయమ్మ, ఉప సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షుడు ధన్సింగ్ నాయక్, సర్పంచులు శివనాయక్, సాబెర్ పాషా, లాలప్ప, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శైలు గౌడ్, పవన్ ఠాగూర్, నర్సింలు పాల్గొన్నారు.

పేదలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం



- ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

పేదలపై భారం మోపుతున్న బీజేపీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణ కేంద్రంలోని పాత తాండూర్ 16వ వార్డ్ కౌన్సిలర్ శోభ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పెంచిన గ్యాస్ ధరలను వెంటేనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అనంతరం వంటావార్పు కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు, మాజీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రావూఫ్, కౌన్సిలర్స్ ఫ్లోర్ లీడర్ బొబ్బిలి శోభారాణి,రత్నమాల నర్సింహులు, ప్రవీణ్ కుమార్ గౌడ్, అబ్దుల్ రజాక్, మణపురం రాము, పిఎసిఎస్ చైర్మెన్ రవిగౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వడ్డే శ్రీనివాస్, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సెక్రటరీ గడ్డల రవీందర్, పట్లోళ్ళ నర్సింహులు, పట్లోళ్ళ బాల్ రెడ్డి, పెర్కంపల్లి శ్రీనివాస్‌గౌడ్, కార్యకర్తలు శ్రీకాంత్ రెడ్డి, రాహీల్ మీర్జా, నిసార్, సల్మాన్ పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని ఇద్దరు మృతి

- ఒకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-వికారబాద్ డెస్క్

నవాబ్‌పేట్ మండలం ఎల్లకొండకు చెందిన పులిగారి లక్ష్మారెడ్డి(72) కాశిపురం నాగేష్(30) అనే ఇద్దరు వ్యక్తులు నగేష్ ద్విచక్ర వాహనం పై ఎలకొండ నుంచి శంకర్‌పల్లి వెళ్తుండగా గ్రామ సమీపంలోకి వెళ్లగానే ఎల్లకొండ గేట్ నుండి ఎదురుగా వస్తున్న రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం పర్వేదకు చెందిన శివరాజ్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనని మద్యం మత్తులో ఉండి అజాగ్రత్తగా నడిపి వీరి వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ రెండు బైకులు ఢీకొనడంతో ఎల్లకొండకు చెందిన పులిగారి లక్ష్మారెడ్డి,కాశిపురం నాగేష్ అనే వ్యక్తులకు తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయారు. పర్వేదకు చెందిన శివరాజ్ అనే వ్యక్తికి తీవ్ర గాయాల కావడంతో నగరంలోని ఓ ఆస్పత్రిలో చికిత్సకు తరలించారు. పర్వేదకు చెందిన శివరాజ్ అనే వ్యక్తి జాగ్రత్తగా వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భరత్ భూషణ్ తెలిపారు.



అచ్చేదిన్ అంటే ధరలు పెంచడమా..?





- గ్యాస్ ధరల పెంపుపై నియోజకవర్గం వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు
- రోడ్లపై కట్టెల పొయ్యిలపై వంటావార్పు
- ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దహనం
- మహిళా దినోత్సవానికి ఆడపడుచులకు ఇచ్చే గిఫ్ట్ ఇదేనా..?
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

నిత్యవసర సరుకుల ధరలను కేంద్ర ప్రభుత్వం మాటి మాటికి పెంచుతూ సామాన్య ప్రజలను దోచుకుంటుంద ని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కట్టెల పొయ్యితో నడిరోడ్డుపై వంట, నిరసన, ధర్నా కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మోడీ డౌన్‌డౌన్ బీజేపీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ..అచ్చేదిన్ అంటే ధరలు పెంచుకుంటూ పోవడమేనా అంటూ ప్రధాని మోడీపై ధ్వజమెత్తారు. తాండూరు నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ లీడర్లు, మహిళలు పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు తెలిపి మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపైనే వంటావార్పు చేశారు. ఈ మహిళా దినోత్సవానికి ఆడపడుచులకు ఇచ్చే గిఫ్ట్ ఇదేనా మోడీని ప్రశ్నించారు. సిలిండర్ ధరను రూ.50, కమర్షియల్ సిలిండర్ ధరను రూ.350 మేర భారీగా పెంచిందన్నారు. మోడీ ప్రభుత్వం రాకముందు రూ.400 ఉన్న సిలిండర్ ధర ఈరోజు 1160ని దాటి 1200లకు చేరుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉజ్వల స్కీంలో మోడీ చేతుల మీదుగా లబ్ది పొందిన మొదటి మహిళా సైతం ఈరోజు సిలిండర్‌ను కొనలేక కట్టెల పొయ్యిపై వంట చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు, తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్, తాండూరు పట్టణ అధ్యక్షులు అప్పు నహీం, నియోజకవర్గ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వెంకట్ రెడ్డి, నాయకులు నరేందర్‌గౌడ్, శ్రీనివాస్, జావీద్, ఈర్షద్, ఇంతియాజ్‌బాబా, బంటారం సుధాకర్, రాజన్‌గౌడ్, సుమిత్ కుమార్‌గౌడ్, అబ్దుల్ రజాక్, నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

వెంటనే గ్యాస్ ధరలు తగ్గించాలి



- ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కొడంగల్‌లోని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అంబేద్కర్ చౌరస్తాలో ఖాళీ సిలిండర్లు ఉంచి, రోడ్డుపై కట్టెల పొయ్యితో చాయ్‌పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 8 ఏండ్ల కిందట రూ.400 వంటగ్యాస్ సిలిండర్ ధరను రోజురోజుకూ పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు వంట గ్యాస్ ధర రూ.2000 వేలు పెరిగిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్యుడి నడ్డి విరుగుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో మధ్యతరగతి కుటుంబాలపై భారం పడుతుందన్నారు. గ్యాస్ ధరలు పెంచడంతోపాటు, సబ్సిడీని కూడా ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. గ్యాస్ ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షులు గోడల రామ్‌రెడ్డి, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, సర్పంచులు సయ్యద్ అంజాద్, పకీరప్ప, శంకర్ నాయక్, బాలమణి, బీఆర్ఎస్ నాయకులు చిన్న నంది గామసాయిలు, మల్లయ్య, దత్తు రెడ్డి,శంకర్ బాబు, నవాజ్, మాజీ సర్పంచ్ రమేష్ బాబు, యు.రమేష్ బాబు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రవీంద్రచారి, తలారి వెంకటేష్, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

నిరుపేదల ఉసురు పోసుకుంటున్న కేంద్రం



- ఎంపీపీ సత్యమ్మహరిశ్చందర్
- ఏఎంసీ చైర్మన్ బృంగి హరికృష్ణ

నవతెలంగాణ-కుల్కచర్ల

మోడీ ప్రభుత్వం నిరుపేదల ఉసురు పోసుకుంటుందని ఎంపీపీ సత్యమ్మహరిశ్చందర్, ఏఎంసీ చైర్మన్ బంగి హరికృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపి ధర్నా చేపట్టారు. పలువురు మాట్లాడుతూ..గత ప్రభుత్వాల హయంలో ఎప్పుడు ఈ విధంగా వంట గ్యాస్ ధరలు పెంచలేదని కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెంచుతూనే ఉందని మండిపడ్డారు. సామాన్య ప్రజలు వంట గ్యాస్ కొనలేని స్థితిలో ఉన్నారని ధరల పెంపుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దిగిరాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతుబంధు మండలాధ్యక్షులు కేవీ రాజు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, అంతారం మొగులయ్య, మాలే కృష్ణయ్యగౌడ్, జి.నర్సింలు, చంద్రయ్య, జె.వెంకటయ్య, రాంచందర్, వెంకట్ రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గారి మాణిక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- కొడంగల్, దూద్యల్ మండలాల్లో సుడి గాలి ప్రచారం



నవతెలంగాణ-కొడంగల్

మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాపన్నగారి మాణిక్ రెడ్డిని బారి మెజారిటీతో గెలిపించలని టీఎస్‌యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.వెంకటరత్నం అన్నారు. కొడంగల్, దుద్యాల మండలంలో పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం పూర్తిగా గాలికి వదిలేసిందని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులపైనే ఉందని అందుకని ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు మధ్యన జరుగుతున్న ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పోరులో ఉపాధ్యాయుల ప్రతినిధిగా ఉండే పాపన్న గారి మాణిక్ రెడ్డిని బారి మెజారిటీతో గెలిపించి చట్టసభలోపల ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు చట్టసభల్లో పోరాటం చేసే వ్యక్తిని పంపాలన్నారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి ఎ.రాములు జిల్లా కార్యదర్శి మల్లేష్, సీనియర్ నాయకులు ముత్యప్ప, కొడంగల్ మండలాధ్యక్షుడు కె.బసప్ప తదితరులున్నారు.

పదిలో పది జీపీఏ సాధించాలి

- మండల ఎంఈఓ హరిచందర్



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దోమ మండల పరిధిలోని ఐనపూర్ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి హరిశ్చందర్ సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు సన్నద్ధమవ్వడానికి అభ్యసన దీపికలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ సంవత్సరం నిర్వహించే పరీక్షల్లో విద్యార్థులు ఎక్కువ శాంతంలో జీపీఏలను సాధించేలా కృషిచేయాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు. విద్యార్థుల ప్రగతి స్థాయిని అడిగి తెలుసుకున్నారు. 'మన ఊరు-మన బడి' కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలల్లోని 5-10తరగతుల ఏస్సీ విద్యార్థులకి ఉపకారవే తనాలకు సంబంధించి రేపటిలోగా మీసేవ కార్యాలయంలో అర్హులైన అందరు విద్యార్థులు నమోదు చేసుకునేలా ప్రధానోపాధ్యాలు చొరవచూపాలన్నారు. విద్యార్థుల కులం, ఆదాయం సర్టిఫికెట్స్ అప్లయ్ చేసిన 2 రోజుల్లోపే వచ్చే విధంగా చూస్తామని సంబంధిత అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల, ఎస్ యంసి చైర్మన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్న కేంద్రం



- గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి
- మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ మధుకర్

నవతెలంగాణ-మర్పల్లి

కేంద్రప్రభుత్వం గ్యాస్ ధరలు పెంపునకు నిరసనగా మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అదేశానుసారం శుక్రవారం మర్పల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ ఆఫీస్ నుండి కొత్త బస్ స్టాండ్ వరకు కట్టెల మోపులతో ర్యాలీ నిరహించి కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి పెద మధ్యతరగతి ప్రజల నడ్డివిరుస్తుందని ఆరోపించారు. డొమెస్టిక్ సిలిండర్‌పై రూ. 50, కమర్షియల్ సిలిండర్‌పై రూ.350 పెంచడం సరి కాదన్నారు. 'బీజేపీ అచ్చే దిన్ అంటే ఇదేనా అని బీజేపీ పాలనలో అచ్చే దిన్ కాదు, మీ ధరల పెరుగుదల చూసి సామాన్యుడు భయపడి రోజు సచ్చేదిన్' లాగా మారుతున్నాయన్నారు. పేదలు రైతులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతున్న బీజేపీ పాలనకు చరమగీతం పాడే రోజులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, సర్పంచ్ గోపాల్ రెడ్డి, సర్పంచుల సంగం అధ్యక్షులు శ్రీనివాస్, మార్కెట్, సహకా ర సంఘం డైరెక్టర్లు యదయ్య, గౌస్, టౌన్‌ప్రెసిడెంట్ గఫార్, ఎంపీటీసీ సంగిత వసంత్, పార్టీ ఉపాధ్యక్షులు డి.అశోక్ ప్రధాన కార్యదర్శి రాచన్న యూత్ ప్రెసిడెంట్ మధుకర్, రమేష్ మిత్ర, సర్పంచులు సుధాకర్ రెడ్డి, శేఖర్, ఎంపీటీసీ రవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు సంతోషి, అశోక్ రమేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్యాస్ ధరలు పెంచడంతో సామాన్యుడిపై పెనుభారం



- మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్

నవతెలంగాణ-పరిగి

బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడంతో సామాన్యుడు పై పెనుబారం పడిందని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అన్నారు. పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని బీజాపూర్‌టు హైదరాబాద్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు బైఠాయించి ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేస్తు ధర్నా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక సిలిండర్ ధరలు మూడింతలు పెరిగాయని మండిపడ్డారు. నిత్యం సిలిండర్ ధరలు పెంచుతూ సామాన్యుని నడ్డి విడుస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాకముందు సిలిండర్ తన రూ.400 ఉంటే బీజేపీ అధికారంలోకి వచ్చాక రూ. 1,250 ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం అరవింద్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఆర్.ఆంజనేయులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, పీఏసీఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు మునీర్, తంగడిపల్లి వెంకటేష్, సర్పంచులు వెంకట రామకృష్ణారెడ్డి, నాయకులు సయ్యద్పల్లి వెంకటయ్య, సయ్యద్‌పల్లి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రాములు, మాణిక్యం, రవికుమార్, విజయ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మంగు సంతోష్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, హాజీపటేల్, మండల యూత్ ప్రెసిడెంట్ జాఫర్‌పల్లి రాజుగారు, మాదారం సాయి నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ ధర పెంపుదలకు నిరసన





- మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మ దహనం
- నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన
- ఎంపీపీ టి.బాలేశ్వర్ గుప్తా

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

బీజేపీ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధర మరోసారి పెంపుదలకు నిరసనగా మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం యాలాల మండల పరిషత్ అధ్యక్షులు టి.బాలేశ్వర్ గుప్తా అధ్వర్యంలో మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వానికీ వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎంపీపీ బాలేశ్వర్ మాట్లాడుతూ.. కేంద్రం ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎనిమిదేండ్ల కిందట ఉన్న రూ.400 గ్యాస్ సిలిండర్ ధర రోజు రోజుకు పెంచడం మూలంగా పేధ, మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. నేడు వంట గ్యాస్ ధర రూ.1176.50కు పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజెపీ కమలానికి ఓటు వేస్తే కట్టెల పొయ్యే దిక్కు అవుతుందని ఎంపీపీ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీల సంఘం ఉపాధ్యక్షులు హెచ్ రాములు, సోసైటీ వైస్ చైర్మన్ వడ్డే రాములు, వైస్ ఎంపీపీ రమేష్, జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్‌బాబ, తాండూర్ ఎఎం సీ మాజీ ఉపాధ్యక్షులు అనంతయ్య, ఎఎంసీ మాజీ డైరెక్టర్ మెట్లీ ఆశన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీ టీసీ సభ్యులు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, మెట్లీకృష్ణ, మలిగెరి నర్సిములు, అశోక్, రాజు, లాలప్ప, మాణిక్యం, ప్రజాబందు కో ఆర్డినేటర్లు, మహిళలు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొంపల్లిలో కలెక్టర్ పర్యటన

- మొక్కల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



నవతెలంగాణ-బంట్వారం

గ్రామంలో పరిశుభ్రత, పచ్చదనం, మొక్కల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే పాలకులు, అధికారులపై చర్య లు తప్పవని కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రొంపల్లిలో కలెక్టర్ పర్యటిం చారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా మొదటగా రొంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థినీ విద్యార్థులతో వారు అభ్యసిస్తున్న పాఠాలను అడిగి తెలుసుకుని పిల్లల సామర్థ్యం తెలుసుకునేందుకు బోర్డుపై రాయించారు. చదివే ఏకైక ఆయుధమనిన్నారు. వంటగదిని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వారానికి 2 గుడ్లు ఇవ్వాలన్నారు. పంచాయతీలో నిర్వ హిస్తున్న 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. గ్రామంలో ధరణీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్‌ను దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి తహసీల్దార్ శ్రీనివాస్‌ను వచ్చే వారంలో సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ప్రకృతి వనం, నర్సరీ, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ సందర్శించారు. వివిధ శాఖల అధికారులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపడుతుందని అందుకు గ్రామాల్లోని సర్పంచులు, అధికారులు సమిష్టిగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీలు, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్మశానవాటికలో మొక్కల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ శంకరయ్యను సస్పెండ్ చేశారు. గ్రామాల్లో పారిశుధ్యం తాగునీటి సౌకర్యంపై అధికారులు ఆరా తీస్తూ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సీసీ రోడ్డు పనులు నా ణ్యత చేపట్టాలన్నారు. ఎంపీడీఓ బాలయ్య, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ చంద్రప్ప, ఏపీఓ సుధాకర్, ఏఓ సంధ్య, జడ్పీటీసీ సంతోష, ఎంపీపీ ప్రభాకర్, ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్‌లు లావణ్య శ్రీనివాస్, నర్సింలు పాల్గొన్నారు.



నవతెలంగాణ 3
రంగారెడ్డి - వికారాబాద్
శనివారం 04 మార్చి 2023

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నేడు సదస్సు

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-యాచారం

నేడు ఇబ్రహీంపట్నంలోని డాగ్ బంగ్లాలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని రైతు సంఘం బాధ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ సంఘాలకు సంబంధించిన బాధ్యులందరూ హాజరుకావాలని కోరారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీలు, కార్మికులు, కర్షకులు, రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనునట్టు తెలిపారు. ఈ సదస్సుకు బాధ్యులందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కందుకూరు



కందుకూరు మండల్ పులిమామిడి గ్రామంలో శుక్రవారం శ్రీరామ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి గురువారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేవ భాస్కర్‌రెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, అఫ్జల్ బేగ్, ఢిల్లీ శ్రీధర్, మల్లయ్య, వత్తుల నారాయణ ,పాండురంగారెడ్డి, శ్రీశైలం, గణేష్, యాదయ్య మహేందర్ రవీందర్, పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకూ బీఆర్ఎస్ అండ

- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



నవతెలంగాణ-షాద్ నగర్

ప్రతి కార్యకర్తకూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటూ, వారి అభ్యున్నతికి తోడ్పాటునందిస్తుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణ పరిధిలోని వెంకటేశ్వర కాలానికి చెందినగడ్డం ప్రసన్నలక్ష్మి కుటుంబానికి రూ. 2 లక్షలు ఇన్సూరెన్స్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి క్రియాశీయాలక సభ్యత్వం తీసుకున్న గడ్డం లక్ష్మీ ప్రసన్న ప్రమాద వ శాత్తూ మృతి చెందడంతో ఆమె భర్త బాల్‌రాజుకు రూ.2 లక్షల చెక్కు అందజేసినట్టు తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కడుపులో పెట్టుకుని చూసుకుంటుందన్నారు. కార్యకర్తలకు బీమా ఏర్పాటు చేయడంతో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఉద్యమంలోంచి పుట్టుకొచ్చిన పార్టీ భారత రాష్ట్ర సమితి అని, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నట రాజన్, కౌన్సిలర్లు సర్వార్ పాషా, జిటీ శ్రీనివాస్, జూపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేశ్
- ప్రధాన మంత్రి దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ-మంచాల

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం లో నరేంద్ర మోడీ చమురు ధరలు పెంచి, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, పీఎసీఎస్ చైర్మెన్ బుస్సు పుల్లారెడ్డి, స్థానిక సర్పంచ్ అనిరెడ్డి జగన్ రెడ్డి, గ్రామాధ్యక్షులు గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శి రావుల ప్రవీణ్ కుమార్, సర్పంచ్ కుకుడాల శ్రీనివాస్‌రెడ్డి, పల్లాటి బాల్ రాజ్, మెగావత్ రాజు నాయక్, ఎంపీటీసీలు పెసర గాయాల సుకన్య శేకర్‌రెడ్డి, నర్సింగ్ అనిత వెంకటేష్‌గౌడ్, ఏఎంసీ డైరక్టర్లు నారి యాదయ్య, మొగిలి పావని వెంకటేశ్, యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త, ప్రధాన కార్యదర్శి గంట విజయ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నల్ల ప్రభాకర్, మంకు వినోద్ కుమార్ తదితరులున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ



నవతెలంగాణ-తలకొండపల్లి

మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన టైలర్ రషీద్ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రెహమాన్, బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు దస్తగిరి, వార్డు సభ్యులు జంగయ్య,రాజు, కారోబర్ రవి, శ్రీశైలం పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

- మండల వ్యవసాయ అధికారిణి అరుణకుమారి



నవతెలంగాణ-ఆమనగల్

ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడుల ఖర్చులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారిణి అరుణకుమారి అన్నారు. శుక్రవారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని ముర్తూజ పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో రైతులు సాగుచేస్తున్న వేరుశనగ, మైసూర్ మల్లిక అనే వరి రకం, జొన్న, సజ్జ తదితర పంటలను పరిశీలించారు. అదేవిధంగా రైతులు సొంతంగా తయారు చేస్తున్న జీవామృతం, ఆగ్నేయాస్త్రం తదితర ప్రకృతి సిద్ధమైన కషాయాలను పరిశీలించి వారికి కావాల్సిన సలహాలు సూచనలు తెలిపారు. పంటల సాగుకు కావాల్సిన పెట్టుబడులను తగ్గించుకోవడంతో పాటు అధిక దిగుబడులు పొందడానికి రైతులు అందరూ ప్రకృతి ఆధారిత పంటలను సాగుచేసి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు కర్నాటి సాయిరెడ్డి, కర్నాటి వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళలే బీజేపీకి గుణపాఠం నేర్పుతారు

- కల్వకుర్తి శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్
- సిలిండర్ ధరల పెంపుపై భగ్గుమన్న బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-ఆమనగల్

బీజేపీ ప్రభుత్వానికి మహిళలే సరైన గుణపాఠం నేర్పుతారని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. సిలిండర్ల ధర పెంపునకు నిరసనగా శుక్రవారం జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్యానాయక్ ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు కట్టెల పొయ్యిపై వంటావార్పు నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ పాల్గొని, మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలు తగ్గించుకపోతే మహిళలే కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో



జిల్లా ఎస్సీ, ఎస్టీ యాక్ట్ విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ పత్యానాయక్, రైతు సమన్వయ కమిటీ మండలాధ్యక్షులు నిట్ట నారాయణ, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరిత పంతు నాయక్, సర్పంచ్లు మల్లమ్మ యాదయ్య, సోనా శ్రీను నాయక్, ప్రేమలత నర్సింహ, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, నాయకులు తల్లోజు రామ కృష్ణ, వస్పుల సాయిలు, రాములు యాదవ్, మల్లేష్ నాయక్, గుత్తి బాలస్వామి, భీమయ్య, శివలీలా, పరమేష్, జయమ్మ నర్సిరెడ్డి, చుక్కమ్మ, లాలయ్య, రమేష్ నాయక్, దేరంగుల వెంకటేష్, పూసల భాస్కర్, శివకుమార్, యాద య్య, అల్లాజీ, రమేష్, సత్యం, రంజిత్, శేఖర్, విక్రమ్ పాల్గొన్నారు.

-కడ్తాల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ జోగు వీరయ్య, సర్పంచ్లు ముద్వెంటి సులోచన సాయిలు, భారతమ్మ నర్సింహ గౌడ్, ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, ఎల్లాగౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు లాయఖ్ అలి, నర్సింహాగౌడ్, నాయకులు బిక్షపతి, రామచంద్రయ్య, మహేష్, రాజేందర్, ఇర్షాద్, కృష్ణ, జంగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలపై అదనపు భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వం

- జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య
- ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-యాచారం

కేంద్ర ప్రభుత్వం నిత్యం గ్యాస్ ధరలు పెంచుతూ పేదలపై భారాలు మోపుతుందని జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య ఆరోపించారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాషా ఆధ్వర్యంలో శుక్రవారం గ్యాస్ ధరను పెంచడానికి నిరసిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ పేదలు వాడుతున్న డొమెస్టిక్ సిలిండర్‌పై రూ.50, కమర్షియల్ సిలిండర్ పై రూ.350లు పెంచిందన్నారు. 8 ఏండ్ల బీజేపీ పరిపాలనలో పేదల పైన రూ.7 వందలు అదనంగా భారం మోపిందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మెన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, సర్పంచులు బండిమీది కృష్ణ మాదిగ, ఎండీ హబీబుద్దీన్, చిగురంత శ్రీనివాస్ రెడ్డి, వన్నవాడ అరుణమ్మ ఎంపీటీసీలు మోరుగు శివలీల, దేరంగుల శారద, కుందారపు సుమతమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తలారి మల్లేష్, శంకర్ నాయక్, పీఎసీఎస్ డైరెక్టర్లు మద్దెల శశికళ, మక్కపల్లి స్వరూప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మండలి గోపాల్, కార్యదర్శి పోలే మహేష్, నాయకులు శ్రీనివాస్ చారి, జానీ, కొల్లం అనంతరెడ్డి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధిని సద్వినియోగించుకోవాలి

- కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్‌రెడ్డి



నవతెలంగాణ-మంచాల

సీఎం సహాయనిధిని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లోయపల్లి గ్రామానికి చెందిన దోసపాటి బాలమణి, కె.కరాజేశ్‌లకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిద్దరూ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోగా, ఆ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, ఎంపీ కోమటి రెడ్డి వెంకటెరెడ్డి సహకారంతో డి.బాలమ్మకు రూ.36000 వేలు, కె. రాజేష్‌కు రూ.60 వేలు మంజూరు చేసినట్టు చెప్పారు. అనారోగ్యంతో బాధ పడుతున్న వారు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధిని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రిరాంరెడ్డి, సాంరెడ్డి మహిపాల్‌రెడ్డి, బాబుగౌడ్, మోహన్ నాయక్ ఉన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి



నవతెలంగాణ-షాబాద్

ప్రతి ఒక్కరూ సేవా దక్పథాన్ని అలవర్చుకోవాలని రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితరెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ స్ఫూర్తితో గిఫ్ట్ ఏ స్మైల్ కింద తన సొంత డబ్బులతో, జిల్లా పరిషత్ కార్యాలయంలో వికలాంగులకు (ట్రై సైకిళ్లు) స్కూటీ షాబాద్‌కు చెందిన వాజిద్‌కు స్కూటీని పంపిణీ చేశారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలు, వికలాంగులు సహాయం కోసం ఎదురు చూస్తున్న వారందరికీ సహాయం చేస్తే, జీవితంలో మరపురాని ఆనందం పొందవచ్చన్నారు. ఎంత డబ్బులు సంపాదించడం అనేది గొప్ప కాదనీ, ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటేనే ఆనందం ఉటుందని తెలిపారు.వికలాంగుల కోసం ఇప్పటికే సుమారు రూ.30 లక్షలతో సొంత ఖర్చులతో షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి స్కూటీలను పంపిణీ చేయడంపై ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు జడల రాజేందర్ గౌడ్, మైనార్టీసెల్ అధ్యక్షులు ముకురఖాన్, సర్పంచులు శ్రీధర్ రెడ్డి, నాయకులు రమేష్ యాదవ్, మునీర్, సుధాకర్ గౌడ్, ఇమ్రాన్, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, సహకార సంఘాల డైరెక్టర్ నర్సింలు, అవినాష్ రెడ్డి యువసేన నాయకులు అజయ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- సిబ్బందితో ఎంపీడీవో సమీక్షా సమావేశం



నవతెలంగాణ-యాచారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో చేపట్టిన అభివద్ధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్యం, హరితహారం, క్రీడా ప్రాంగణాలు, టాక్స్ కలెక్షన్, నర్సరీలు, ఇతర అంశాలపై సమీక్ష చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు అంతా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉమారాణి, ఈసీ, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని చౌదర్పల్లి, కొత్తపల్లిల్లో కంటి వెలుగు పథకం కింద వైద్య సేవలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఈ రెండు సెంటర్లలో 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన 17 మందికి రీడింగ్ గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఈ సెంటర్లకు రావాలని సూచించారు. కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి పై ఆస్పత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ చక్కటి సదవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రియాంక, మౌనిక, రాజలక్ష్మి, పీహెచ్ఎన్ శోభారాణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సామాన్యునిపై గ్యాస్ గుది బండ

- పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- కొత్తూరు జడ్పీటీసీ ఎమ్మే శ్రీలత సత్యనారాయణ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-కొత్తూరు

వంట గ్యాస్ సిలిండర్ పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేనిచో కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కొత్తూరు జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవులు నిరసనలో పాల్గొన్ని, మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ హయాంలో వంట గ్యాస్ సిలిండర్ ధర 200 నుంచి నేడు రూ.1155 లు చేరుకుందన్నారు.ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే వంట గ్యాస్ ధర పెంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసు కోవాలన్నారు. లేనిచో ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనం తరం తహసీల్దార్ రాములకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, బాతుక దేవేందర్ యాదవ్, పెంటనోళ్ల యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ చింతకింది రాజేందర్ గౌడ్, ఏనుగు మడుగుతండా సర్పంచ్ అరుణ రమేష్, కోడిచెర్ల ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, లింగం నాయక్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, చిర్ర మధుసూదన్ రావు, గోపాల్ నాయక్, జోగు బాలరాజ్, కమ్మరి జనార్ధన్‌చారి, రవి నాయక్, ఆంజనేయులు గౌడ్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం

- ముగిసిన కాశీ విశ్వేశ్వర స్వామి ఉత్సవాలు
- పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

నవతెలంగాణ-కొత్తూరు

మండలంలోని గూడూరులో జరుగుతున్న శ్రీ విశాలాక్షి అమ్మవారి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఆరు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగింది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని వసతులు కల్పించారు. చివరి రోజు శుక్రవారం శివపార్వతుల కల్యాణోత్సవం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఆ కల్యాణోత్సవానికి ముందు మూల విగ్రహాలు శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య, శ్రీ విశాలాక్షి అమ్మవారి సమేత, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి, నవగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట మహాకుభాభిషేకం నిర్వహించారు. శివపార్వతుల కల్యాణం అనంతరం శోపార్వతుల పల్లకి సేనా ఊరేగింపు హారతి తీర్థ ప్రసాద వితరణలో నిర్వహించారు.



ఉత్సవాల్లో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే



శివపార్వతుల కల్యాణోత్సవానికి పలువురు ప్రముఖులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ఆయనకు వేద పండితులు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆయన భజన గీతాలు పాడారు. ఉత్సవాలకు జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ఈటా గణేష్, కొత్తూరు జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీర్లపల్లి శంకర్, బీజేపీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మిథున్‌రెడ్డి, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్తయ్య, ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, ఎమ్మె సత్యనారాయణ, బాతుక దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, పెంటనోళ్ల యాదగిరి, శివ శంకర్ గౌడ్, చేగుర్ పీఎసీఎస్ చైర్మెన్ అశోక్, వైస్ చైర్మెన్ మున్నూరు పద్మారావు, వంకాయల నారాయణరెడ్డి, కడల శ్రీశైలం, మామిళ్ల విఠల్, చిర్ర మధుసూదన్‌రావు, మోడీ దర్శన్, గుండు సురేష్, వెంకటేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు వేలకోట్ల రాయితీలు కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- అధిక ధరలు పెంచి నిరుపేదలపై భారాలు..
- రూ.400 నుంచి రూ1200లు పెంచిన ఘనత బీజేపీదే
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్





నవతెలంగాణ-తలకొండపల్లి

దేశాన్ని లూటీ చేసి విదేశాలకు పారిపోతున్న కార్పొరేట్ శక్తులకు వేలకోట్ల రాయితీలు కల్పిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, సామాన్యులపై నిత్యవసర ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు అధిక భారం వేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తలకొండపల్లి బస్టాండ్ ఎదుట బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన , మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ ధర్నాలో ఆమనగల్ మార్కెట్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రెహమాన్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సింహా పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో సిలిండర్ ధర పెంచితే ప్రధానికి గాజులు పంపిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ప్రస్తుతం ప్రధాని మోడీకి గాజులు ఎందుకు పంపించడం లేదని ప్రశ్నించారు. బియ్యం కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని ప్రగల్భాలు పలికిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పెంచిన ధరలకు వెంటనే సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇప్పటికైనా పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు హైమావతి రమేష్, చంద్రయ్య పార్టీ గ్రామాధ్యక్షులు అంజయ్య, నాయకులు సజ్జు పాషా, యదయ్య, శంకర్ నాయక్, శ్రీశైలం యాదవ్, రాములు, కృష్ణయ్య, హరిమోహన్ రెడ్డి, విజయ్ యాదవ్, ఆనంద్, మల్లేష్, రమేష్, వెంకటేష్, మల్లారెడ్డి, దస్తగిరి, మధు, స్వామి గౌడ్, రమేష్, నర్సింహ, శ్రీను, చెన్నకేశవులు, సుల్తాన్, గణేష్ ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామావృద్ధికి నిరంతరం కృషి చేస్తా : సర్పంచ్



నవతెలంగాణ-షాబాద్

గ్రామాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమకారుడు, పెదవేడు గ్రామ సర్పంచ్ గౌండ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెదవేడు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి టీపీసీసీ మాజీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి తన పట్ట భూమిలో నుంచి 400 గజాలు గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అందజేశారు. ఈ నేపథ్యంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నూతన పంచాయతీ భవనం నిర్మాణానికి స్థలం లేనందున, అడిగిన వెంటనే స్పందించి 400 గజాల స్థలం అందించిన పీసరి సురేందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, గ్రామస్తులు నర్సిం హులుగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, మహేందర్, అనంత్, నర్సయ్య, గోవర్ధన్‌గౌడ్, సూర్యకాంత్‌రెడ్డి, తదితరులున్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జంగారెడ్డి

నవతెలంగాణ-షాబాద్

సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జంగారెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని మన మర్రి గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో దళితులకు మూడెకరాలు, 100 పడకల ఆస్పత్రి, డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ టూ పీజీ హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైయ్యారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కిరణ్, సర్పంచ్ సుహాసినిసత్యనారాయణ, ఉపసర్పంచ్ గోపాల్, నాయకులు వెంకటేష్, చంద్రశేఖర్, శంకరయ్య ముష్టియ్య కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా

● ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీటీసీ గార్లపాటి సరిత గణేష్ గుప్తా



నవతెలంగాణ-తలకొండపల్లి

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసానిస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీటీసీ గార్లపాటి సరిత గణేష్ గుప్తా అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన అంజయ్యకు ఎమ్మెల్సీ సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి రూ.20 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ఆమనగల్

రంగారెడ్డి జిల్లా కమిటీ, ఆమనగల్ బ్లాక్ తోపాటు కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు నూతన పార్టీ అధ్యక్షులను ఎంపిక చేసినట్టు టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం జరిగిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నేనావత్ టీక్యా నాయక్, ఆమనగల్ బ్లాక్ అధ్యక్షునిగా యాట నర్సింహ ముదిరాజ్, కడ్తాల్ మండల అధ్యక్షునిగా సబావత్ బీచ్యా నాయక్, తలకొండపల్లి మండల అధ్యక్షునిగా డోకూర్ ప్రభాకర్ రెడ్డి, అదేవిధంగా జిల్లా కార్యదర్శిగా గుజ్జుల మహేష్‌లను ఎన్నిక చేసినట్టు శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీల ఏర్పాటుకు సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బొక్కల కంపెనీని బంద్ చేయాలి

● సర్పంచ్ కంబాళ్ల పల్లి సంతోష

● 31 రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-యాచారం

మనుషుల ప్రాణాలకు హాని కలిగించే విషపూరిత బొక్కల కంపెనీని వెంటనే బంద్ చేయాలని తక్కళ్లపల్లి సర్పంచ్ కంబాళ్లపల్లి సంతోష డిమాండ్ చేశారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లిలో ఉన్న బొక్కల కంపెనీ మూసివేయాలని స్థానికులు చేస్తున్న రిలే నిరాహార 30 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె దీక్షకు మద్దతు తెలిపిన అనంతరం మాట్లాడుతూ కంపెనీ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాసనతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోవడం లేదన్నారు. స్థానికుల బాధను సంబంధిత అధికారులు అర్థం చేసుకోకపోవడం సరైంది కాదన్నారు. ఈ దుర్వాసనతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.31 రోజులుగా స్థానికులు అంతా కలిసి నిరసన చేస్తుంటే అధికారులకు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించొద్దని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బొక్కల కంపెనీని బంద్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కావలి జగన్, ఎంపీటీసీ సుమతమ్మ లోహిత్ రెడ్డి రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రీతి ఘటనపై సర్కార్ నిర్లక్ష్యం

● బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి వడ్ల కృష్ణ



నవతెలంగాణ-శంకర్‌పల్లి

మెడికల్ స్టూడెంట్ ప్రీతి ఘటనపై సర్కార్ నిర్లక్ష్యం వైఖరి వివరిస్తుందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్ల కృష్ణ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడికల్ స్టూడెంట్ అయిన ప్రీతి ఆత్మహత్యకు పాల్పడటం బాధకరమన్నారు. బాధ్యులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిందితుడైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, నాయకులకు శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేసినట్టు సర్పంచ్ శ్రీశైలం తెలిపారు. ఈ బ్రహోత్సవాలకు హైదరాబాద్‌లో తమ నివాసంలో రామకృష్ణపురం గ్రామస్తులు శతాబ్ది టౌన్ షిప్ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీశైలం మాట్లాడుతూ బ్రహోత్సవాల సందర్భంగా ఎడ్ల పందెం-బండలాగుడు పోటీలకు బహుమతులు ప్రదానం చేసేందుకు శాతాబ్ది టౌన్ షిప్ ఛైర్మెన్ కె. శ్రీనివాస్‌రెడ్డి రూ.2లక్షల 80 వేలు, వాలీబాల్ పోటీలకు క్రీడా దుస్తులకు రూ.లక్షా 20 వేలు ఆర్థిక సహకారం అందించనున్నట్టు తెలిపారు. యువత, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, క్రీడాకారులు కలిసి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మసత్యం, చక్రి, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


'కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ'



నవతెలంగాణ-తలకొండపల్లి

తలకొండపల్లి మండలం కులవివేక్షిత వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణ కేవీపీఎస్ డైరీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కేవీపీఎస్ డైరీలో 33 జిల్లాల సంబంధించిన మండలాలు, జిల్లా విస్తీర్ణం, జాతీయ నాయకుల వివరాలు, పూలే, అంబేద్కర్ జయంతి, వర్ధంతి దళితులకు సంబంధించిన చట్టాలపై డైరీలో వివరించినట్టు తెలిపారు. కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య మాట్లాడుతూ దళితుల హక్కులు దళిత చట్టాలు మహా నాయకుల చరిత్ర అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఈ డైరీ ని రూపొందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కేవీపీఎస్ మండల అధ్యక్షులు వల్లింపుల యాదయ్య,కేవీపీఎస్ లింగరాపల్లి గ్రామ అధ్యక్షులు బండగళ్ళ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి టేకూరి కుమార్, వార్డు సభ్యులు మహేష్, ఒల్లింపుల జంగయ్య, టేకూరు విజయ్ కుమార్, బి. నరసింహ, తలకొండపల్లి పెరుమళ్ళ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి 'ఐక్యత' ఆర్థిక సాయం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో శుక్రవారం ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యుల ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేందర్‌గౌడ్, అంజయ్య, బాలయ్య, సురేందర్, కుమార్, శివ, జనార్దన్, రమేష్, శ్రీను ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు ఇచ్చిన వారందరికీ ఇండ్ల స్థలాలు చూయించండి

● విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సీపీఐ(ఎం) నాయకుల వినతి



నవతెలంగాణ-కందుకూరు

ఇండ్ల స్థలాలకు సర్టిఫికెట్లు ఇచ్చిన వారందరికీ స్థలాలు చూయించాలని సీపీఐ(ఎం) నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరు మండల కేంద్రంలోని కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 788లో 2007 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం సర్టిఫికెట్లు అందజేశారని గుర్తు చేశారు. ఆ స్థలాలు చూపించాలని కోరుతూ సీపీఐ(ఎం) నాయకుల ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో ఆమెకు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించి సర్టిఫికెట్లు ఇచ్చిన వారందరికీ స్థలాలు కూడా చూపిస్తామని హామీనిచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు దుబ్బాక రామచందర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శ్రీనివాస్, మండల నాయకులు ఎ.కుమార్, బుట్టి బాలరాజు, శేఖర్, సత్తయ్య, కె. రాములు,జి. కుమార్, కె. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను భయపెడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

● టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్



నవతెలంగాణ-షాద్ నగర్

కేంద్రం పెంచిన ధరలపై, బీఆర్ఎస్ ధర్నాలు చేస్తూ, రాష్ట్రం పెంచిన ధరలపై బీజేపీ ధర్నాలు చేస్తూ ప్రజలను భయ బ్రాంతులకు గురిచేస్తున్నాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం సిలిండర్ పై పెంచిన ధరలపై ఆయన స్పందిస్తూ మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దొందూదొందేనని విమర్శించారు. కేంద్రం విధించిన భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి గానీ, ఆందోళనలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కేంద్రం సిలిండర్ ధర పెంచితే వైఎస్ హయాంలో కాంగ్రెస్ పెను భారాన్ని మోసి ప్రజలకు సిలిండర్ ధర తగ్గించి ఇచ్చిన సంఘటన ఒకసారి అధికార పార్టీ నాయకులు గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజలకు భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మసలుకోవాలే తప్పా, బహిరంగంగా ఆందోళనలు ఎమిటని నిలదీశారు. ఇప్పటికైనా పెంచిన గ్యాస్, నిత్యవసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాడుతాం



● సీఐటీయూ జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్

నవతెలంగాణ-చేవెళ్ల

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం ఆపేది లేదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శుక్రవారం అంగన్‌వాడీ టీచర్ల మూడోవ రోజు సమ్మెలో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నాకు చేవెళ్ల నుంచి అంగన్‌వాడీ టీచర్లు బయలు దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ పోరాటం విరవించబోమని స్పష్టం చేశారు. వారేమీ గొంతెమ్మ కోరికలు కోరడం లేదని కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి, స్వప్న, అనిత, చేవెళ్ల మండల అంగన్‌వాడీ, టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తాం

● ఇంపాక్ట్ ఫౌండేషన్ సమస్త వైద్యులు ఆదినారాయణరెడ్డి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి కృషి చేస్తానని ఇంపాక్ట్ ఫౌండేషన్ సమస్త డాక్టర్ ఆది నారాయణ రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణపై శిక్షణా కార్యక్రమంలో ఎర్వాగూడ గ్రామానికి చెందిన గజ్జల సంతోష్ కుమార్ ప్రథమ స్థానం సాధించారు. ఈ కార్యక్రమం 37 రోజుల పాటు నిర్వహించినట్టు ఆయన తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా మంచి స్పందన లభించిందని డాక్టర్ ఆదినారాయణ రెడ్డి తెలిపారు. గజ్జల సంతోష్ కుమార్ మాట్లాడుతూ తాను ఇంటలిజెన్స్ డిపార్టుమెంట్‌లో డిప్యూటీ అనలిటికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ శిక్షణలో ఎన్నో విషయాలు తెలుసుకోవడం, నేర్చుకోవడం జరిగిందన్నారు. తాను తెలుసుకున్న విషయాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవగాహనా కలిపించి, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, భవిషత్తులో వారి లక్ష్యంపై అవగాహనా కలిపిస్తామని తెలిపారు. అనంతరం డాక్టర్ కళ్యాణ్ (డాక్టర్ లాబ్స్ డైరెక్టర్) ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంప నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రశంసాపత్రం గజ్జల సంతోష్ కుమార్‌కు అందజేశారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

● ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ చైరపర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ చైరపర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. గ్యాస్ ధర పెంపుపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో నియోజకవర్గంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్‌పై 50 రూపాయలు



వాణిజ్య అవసరాల గ్యాస్‌పై ఏకంగా 350 రూపాయలు పెంచడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండలం నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కావలి గోపాల్, మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్, శంకర్పల్లి సొసైటీ చైర్మెన్ బద్దం శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మారేపల్లి పాపారావు, వై చైర్మన్ కురుమ వెంకటేష్, మిర్జాగూడ గ్రామ సర్పంచ్, సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, గోపులారం గ్రామ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, పొద్దుటూరు మాజీ ఎంపీటీసీ బొల్లారం వెంకటరెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సత్యనారాయణ, యాదగిరి ,మాణిక్యం, వెంకటయ్య ,ప్రశాంత్ రెడ్డి,షాహిద్ ఫరీద్, మిర్జాగూడ వార్డు సభ్యురాలు శారద, గ్రామ ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్, రామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దు

● ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్లకు పంచి పెడుతున్న కేంద్ర ప్రభుత్వం

● మతపిచ్చి రాజకీయాలు మానుకోవాలి

● ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



నవతెలంగాణ-షాద్‌నగర్

ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తూ, అమాయక ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కేంద్ర ప్రభుత్వ తీరు మారాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ ఫరూఖ్ నగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రం నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ పేద, మధ్య తరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ధరలను అదుపుచేయడంలో విఫలమైన ప్రధాని మోదీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. మరోవైపు కులమత బేధాలను సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపు కుంటున్నారని దుయ్య బట్టారు. గతంలో రూ. 400 ఉన్న సిలిండర్ ధర మోడీ ప్రభుత్వం వచ్చాక రూ. 1200లకు చేరుకుందన్నారు. ఇప్పటికైనా పెంచిన గ్యాస్, నిత్యావసర ధలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, ఎంపీపీ ఇద్రీస్, మున్సిపల్ చైర్మెన్ నరేందర్, వైస్ చైర్మెన్ నటరాజన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, గ్రంథాలయ చైర్మెన్ లక్ష్మీనరసింహారెడ్డి, రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు మాధురి నందకిషోర్, జూపల్లి కౌసల్య, పిల్లి శారద శేఖర్, జిటి శ్రీనివాస్ సర్వర్ పాషా, ప్రతాప్ రెడ్డి, మహమ్మద్ ఏజాజ్ అడ్డు, యుగంధర్, సర్పంచ్ ముబీన్ గోరి, ఎంపీటీసీ భీష్మ రామకృష్ణ, శరత్ దామోదర్ యాదవ్ జూపల్లి శంకర్, నడి కూడా యాదగిరి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ శివ జ్యోతి, అందె మహేష్, గోటిక వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంతోనే పిల్లలు చదువుల్లో ముందంజ

● మెడికల్ ఆఫీసర్, డాక్టర్ నెక్టర్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో ముందుంటారని చేవెళ్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నెక్టర్, డాక్టర్ గౌతమి పుత్రిక అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని గోపులారం గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని 54 మంది విద్యార్థినీ,విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే రాష్ట్రీయ బాలస్వాస్థన కార్యక్రమం ద్వారా శుక్రవారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టుకతోనే వచ్చే వ్యాధులను చిన్నప్పుడే గుర్తించి తగిన సమయంలోనే చికిత్సలు అందించాలని సూచించారు. పిల్లలందరూ కాలానికి తగినట్టుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండాకాలం ఎండల్లో ఎక్కువ తిరగకుండా, నీరు బాగా తాగాలన్నారు. తరచుగా ఆకు కూరలు, పప్పు దినుసులు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. జంకు ఫుడ్ లాంటివి తినకూడదని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు పాపగారి ఆశీర్వాదం మాట్లాడుతూ ప్రతీ ఏడాది తమ పాఠశాలలో విద్యార్థులకు చికిత్సలు చేయడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ పుష్పలత, ఉపాధ్యాయులు సావిత్రి, లక్ష్మణ శాస్త్రి, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

● ఈఏ సందీప్‌కుమార్

నవతెలంగాణ-యాచారం

11/కెవి ఫీడర్‌కు సంబంధించి మండల పరిధిలోని తక్కళ్లపల్లి, గున్‌గల్ గ్రామాల్లో నేడు కరెంటు అంతరాయం ఉంటుందని ఏఈ సందీప్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు.ఈ మరమ్మతులను దృష్టా తీగలకు చెట్టు ,కొమ్మలు తగిలేచోట తొలగించనున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా వినియోగ దారులందరూ విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

'ఇసుక ఫిల్టర్లు ధ్వంసం'



నవతెలంగాణ-తలకొండపల్లి

మండలం చెన్నారం, జంగారెడ్డి, ఎడవెల్లి గ్రామాల్లో శుక్రవారం ఇసుక ఫిల్టర్లను రెవెన్యూ అధికారులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ మండలంలో అక్రమంగా ఇసుక ఫిల్టర్లను నిర్వహిస్తున్నారనీ, ఈ ఫిల్టర్లను ధ్వంసం చేసేందుకు మండలంలో ఒక ప్రత్యేక టీంను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగానే ఆర్ఐ మంజుల తహసీల్దార్ కార్యాలయం సిబ్బందితో కలిసి జంగారెడ్డిపల్లిలో ఒక్కటి, ఎడపల్లిలో మూడు, చెన్నారంలో ఇసుక ఫిల్టర్లను గుర్తించి ధ్వంసం చేయించినట్టు తెలిపారు.ఈ ఐదు ఫిల్టర్లతో ఇసుక తయారీ కోసం ఉప యోగించే మోటార్లను తీసుకు రావడంతోపాటు ఇసుక డంపును సీజ్ చేసినట్టు చెప్పారు. అక్రమంగా ఫిల్టర్లను నిర్వహిస్తున్న వారితోపాటు పొలాల్లో నిల్వ చేసుకున్న వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేయనున్నట్టు హెచ్చరించారు. ప్రస్తుతం ఇసుక ఫిల్టర్లను అరికట్టడానికి మండలంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామనీ, ఆ బృందాలు నిత్యం పర్య వేక్షిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ సంతోష్, ఆర్ఐ మంజుల తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మాడ్గుల

మండలంలోని నాగిళ్ల గ్రామానికి చెందిన చాట్ల నేవూరి జంగయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పాలకూర్ల రాజుగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 3వేలు, గ్రామ ఉప సర్పంచ్ బర్రె శ్రీశైలం రూ. 2వేలు ఆర్థిక సాయం చేశారు. పరామర్శించిన వారిలో కిట్టు, అర్జున్, వడ్డమోని నరసింహ, బండ శీను, కంచనపల్లి మహేష్ పాల్గొన్నారు.

ఉప్పల ట్రస్ట్ : నాగిళ్ల గ్రామంలో చాట్ల జంగయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ట్రస్టు సభ్యుల ద్వారా



రూ.3 వేలు అందజేశారు. అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య, ట్రస్ట్ సభ్యులు వడ్డేమోని శేఖర్, సాటు మహేష్, వడ్డేమోని మల్లేష్, రాధాకష్ణ, శ్రీను, రాజు, కృష్ణ, చాట్ల శ్రీశైలం, గోపాల్, పల్లేటి కుమార్, నరసింహ పాల్గొన్నారు.

పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రం

- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- ప్రధాని దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

బీజేపీ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముగాస్తుందని, దేశంలో ప్రజలకు ఉపయోగకరమైన ప్రభుత్వం ఏర్పడుతుందని దానికి కేసీఆర్ కీలకపాత్ర వహిస్తారని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ చౌరస్తాలో మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్యాస్ ధరల నిరసన ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడానికి నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు తగ్గించకుంటే మహిళల ఉసురు తలుగుతుందని విమర్శించారు. గతంలో రూ.400 ఉన్న గ్యాస్ ఇప్పుడు రూ.1200 అయిందని మండిపడ్డారు. ప్రతి ఇంటికీ గ్యాస్ కలెక్షన్ ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు కట్టెల పొయ్యి పెట్టుకునే పరిస్థితి తీసుకొచ్చాడని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం సంఘం ఉపాధ్యక్షులు వెంకటేష్‌చారి, పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు శ్రావణ్ కుమార్, పాండునాయక్, చంద్రప్ప, హైదర్, గోవర్ధన్, రమేష్, పాషా, ఇందూరు ఎంపీటీసీ పటేల్ ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ రుక్మాపూర్ రమేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ము గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు వెంకట్‌రెడ్డి, శుబ్లీ, సంగమేశ్వర్, రామ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఖానాపూర్



విష్ణు, చందర్, నర్సింలు, ధన్ రాజ్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసనలు



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

ధారూర్ మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు, మహిళలు, పార్టీ శ్రేణులతో కలిసి భారీ నిరసన చేపట్టారు. పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా భారీ నిరసన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్. గ్యాస్ ధరలను పెంచుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో ధారూర్ మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు, మహిళలు, పార్టీ శ్రేణులతో కలిసి భారీ నిరసన చేపట్టారు. ఖాళీ గ్యాస్ సిలిండర్లతో కట్టెల పొయ్యిపై వంట చేసి బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా రాస్తారోకో చేసి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే, వేణుగోపాల్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు డీ,రాజు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే విధంగా ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని మండిపడ్డారు. దేశంలోని రాష్ట్రాల్లో ఎన్నికలు అయిపోగానే గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచడం బీజేపీకి ఆనవాయితీగా మారిందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థికసాయం



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

మండల పరిధిలోనీ ఊటుపల్లికి చెందిన బండి రాములు మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, తన అనుచరులతో బాధితకుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఎల్లప్ప, జోగు నర్సింలు, బి నర్సింలు, నర్సింలు, రాములు పాల్గొన్నారు.

పేదలపై గ్యాస్ పెంపు పెనుభారం

- మండల పరిషత్ అధ్యక్షులు ఎం.మల్లేశం
- మన్నెగూడ ప్రధాన చౌరస్తాలో నిరసన



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

కేంద్ర ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధర పెంచి పేద ప్రజలపై మరింత భారం వేసిందని పూడూరు మండల పరిషత్ అధ్యక్షులు ఎం.మల్లేశం అన్నారు. శుక్రవారం పూడూరు మండల పరిధిలోని మన్నెగూడ ప్రధాన చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పెం పుపై రోడ్డుపై కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధిక ధరలు పెంచి పేద ప్ర టజలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మైపాల్‌రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎండీ.అజారుద్దీన్, మన్నెగూడ ఎంపీటీసీ మస్రత్ ఆదిల్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు అనంతరెడ్డి, పూడూర్ ఉపసర్పంచ్ రాజేందర్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండాపురం హరీశ్వర్‌రెడ్డి నాయకులు దయ, వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు బీర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

'పెరిగే ధరలకు హద్దు లేదు'



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు హద్దు లేదు పెంచే వారికి బుద్ధి లేదు అన్న చందంగా కేంద్ర ప్రభుత్వం తయారయిందని దోమ వైస్ ఎంపీపీ మల్లేశం, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కే.రాజిరెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్‌గౌడ్‌లు అన్నారు. గ్యాస్ సిలిండర్ రూ.50 పెంచినట్టు కేంద్రం ప్రకటించడంతో ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం దోమ మండల కేంద్రంలో మహిళలతో కలిసి ధర్నా చేస్తూ మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మచ్చేందర్ రెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ డప్పుచెంద్రశేఖర్, నాయకులు నరేందర్ రెడ్డి, రమేష్, చంద్రరెడ్డి, బండి సాయిలు, మైనొద్దీన్, శ్రవణ్‌కుమార్ రెడ్డి, కాటికే సురేష్, మల్లేశం, చెన్నయ్య, సాయిలు, డప్పు యాదయ్య, నరేష్, డప్పు రమేష్, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహాస్వామి కల్యాణంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-బంట్వారం

మోమిన్‌పేట్ మండల పరిధిలోని వెల్చాల్ గ్రామ సమీపంలో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో భాగంగా శుక్రవారం నిర్వహించిన లక్ష్మి నరసింహ స్వామి కల్యాణంలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



నవాబుపేట్ మండలంలోని శుక్రవారం ఎల్లకొండలో పార్వతి పరమేశ్వరుల జాతర సందర్భంగా అమ్మవారిని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం దర్శించుకున్నారు. మండల కోఆప్షన్ మెంబెర్ సయ్యద్ గౌస్, బీఆర్ఎస్ నాయకులు శేఖర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, గాలయ్య, అశోక్ ముదిరాజ్, నర్సిములు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

'పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి'



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరు మండల బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు మండల అధ్యక్షులు రాందాస్ ఆధ్వర్యంలో తాండూరు మండలం కరణ్‌కోటలో నిరసన చేపట్టి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. అనంతరం కట్టెల పొయ్యితో అక్కడే వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గ్యాస్ సిలిండర్లు రూ.500 కే వచ్చేదని మూడేండ్లలో సుమారు రూ.600 బీజేపీ ప్రభుత్వం పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి గ్యాస్ ధర తగ్గించకపోతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కరణ్ కోట సర్పంచ్ వీణా హేమంత్, మండలాధ్యక్షులు రాందాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల పురం అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పటేల్ ఉమాశంకర్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ శకుంతల, మండల బీసీసెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు హసన్ పటేల్, సర్పంచులు ఎంపీటీసీలో కార్యకర్తలు పాల్గొన్నారు.

'విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి'



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ రాములు సూచించారు. పెద్దేముల్ మండల పరిధిలోని గోపాల్‌పూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సర్పంచ్‌రాములు మాట్లాడుతూ... ఆట పాటలతో పాటు చదువులోనూ రాణించాలని తెలిపారు. పాఠశాలలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, పాఠశాల చైర్మన్ నారాయణ, ఉపా ధ్యాయులు బందేయ్య నర్సింలు, సురేష్, నరేందర్ రెడ్డి, సుమంత్, గ్రామ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పీసీఎం తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దారుర్ మండలంలోని పీసీఎం తండా గ్రామ పంచాయతీలో సీసీరోడ్లు ప్రారంభించినట్టు సర్పంచ్ సునీత శంకర్ నాయక్ ప్రకటనలో తెలిపారు. ఎన్‌ఆర్‌జీఈ ఎస్ కింద విడుదలైన నిధులతో సీసీరోడ్లు ప్రారంభించారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సహకారం అందిస్తున్న ఎంపీ రంజిత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



మండల పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీనీ టీపీఎస్‌పీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రవీందర్ రెడ్డి సమక్షంలో పంచాయతీ కార్యదర్శుల కమిటీనీ ఎన్నుకొన్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా యండి.అర్షద్, గౌరవ అధ్యక్షులు రాజేష్, అలీమ్,ప్రధాన కార్యదర్శి హరీశ్వర్ రెడ్డి, కోశాధికారి లల్యానాయక్, ప్రచార కార్యదర్శులు చంద్రకాంత్, లలిత, మాధవులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

యువకులకు క్రికెట్ కిట్ అందజేత



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

క్రీడాకారులకు వెన్నుదన్నుగా ఉంటూ ఎల్లప్పుడూ క్రీడాకారులకు ప్రోత్స హిస్తానని ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ చైర్మెన్ మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దోమ మండల పరిధిలోని గోడుగోనిపల్లి యూత్ సభ్యులకు క్రికెట్ కిట్టును డీసీసీబీ చైర్మెన్ బుయ్యాని మనోహర్‌రెడ్డి, బుయ్యాని శ్రీనివాస్‌రెడ్డి తాను అందుబాటులో లేకున్నా తన అనుచరుల ద్వారా క్రికెట్ కిట్‌ను యువకులకు అందజేశారు. అనంతరం యువకులు డీసీసీబీ చైర్మెన్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు బీయంఆర్ ఆర్థికసాయం



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దోమ మండల పరిధిలోని ఊటుపల్లిలో బండి రాములు మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ చైర్మెన్ మనోహర్‌రెడ్డి, తన అనుచరులతో మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, ఎల్లప్ప, శ్రీనివాస్, సత్తయ్య, జంగయ్య, మల్లేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం



నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

దోమ మండల పరిధిలోని అయినాపూర్‌కు చెందిన ఏర్పుల శ్రీనివాస్ ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో మనస్థాపం చెంది వరి పొలాలకు పిచికారి చేసే మందు తాగాడు. విషయాన్ని తెలుసుకుని బీఆర్ఎస్ యువనాయకుడు మేకల గోవర్ధన్ వికారాబాద్ ఆస్పత్రికు వెళ్లి కుటుంబంతో మాట్లాడి వారిని పరామర్శిం చి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సువన్, పెద్ద రామయ్య మొగులయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



దోమ మండల పరిధిలోని బొంపల్లిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బోయిని శేఖర్ తనయుడు వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆశీర్వదించారు. మండల పరిధిలోని రాకొండలో కందూరు(గ్యార్మీ) కార్యక్రమంలో మహేష్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్ రావు, వైస్ ఎంపీపీ మల్లేషం, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సర్పంచులు కే.రాజిరెడ్డి, వెంకటమ్మ వెంకటయ్య, ఎంపీటీసీ రాములు, పరిగి టౌన్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, పార్టీ అధ్యక్షులు గోపాల్‌గౌడ్, మచ్చేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రఫీపాషా, షఫీ, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ డెస్క్

కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

నవతెలంగాణ-పరిగి

మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల రాజేశ్వర్ రెడ్డి సతీమణి గిరిజాదేవి ఆధ్వర్యంలో పరిగి పట్టణం బాలాజీనగర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 36 వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా కొనసాయి. మూడవ రోజు పూర్ణాహుతి నిర్వహించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి ఈ కళ్యాణాన్ని దగ్గరుండి నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మూడు రోజులపాటు పరిగి ప్రాంత ప్రజలు పండుగల జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి శ్రీమతి దీప్తి రెడ్డి, పరిగి మున్సిపల్ చైర్మన్



ముకుంద అశోక్ కుమార్, ఎంపీపీ అరవిందరావు, జడ్పీటీసీలు హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, మేఘమాల ప్రభాకర్ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీఏపీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, సర్పంచులు వెంకటరామకృష్టారెడ్డి, రాములు, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, పరిగి పట్టణ అధ్యక్షుడు మంగు



సందు, పరిగి పట్టణ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి సయ్యద్ పల్లి వెంకటయ్య, సయ్యద్‌పల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాములు, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పాండు, బల్లా ల, రవి, నరేష్, భక్తులు పాల్గొన్నారు.

లారీ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శికి సన్మానం



నవతెలంగాణ-తాండూరు

తాండూరు లారీ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ ఖని, జనరల్ సెక్రెటరీ నర్సింహ రెడ్డిలను శుక్రవారం పట్టణ కేంద్రంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి నివాసంలో నూతనంగా ఎన్నుకోబడిన అబ్దుల్‌గని, నరసింహారెడ్డిలకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సన్మానించారు. పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు, మాజీ తాండూర్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రావూఫ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీని వాస్, కౌన్సిలర్స్ ప్రవీణ్ కుమార్ గౌడ్, మనపూరం రాము, మాజీ కౌన్సలర్ పట్లోళ్ళ నర్సింహులు, పట్లోళ్ళ బాల్ రెడ్డి,మాజీ జడ్పీటిసి సిద్రాల శ్రీనివాస్, పేర్కం పల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రాహేల్ మీ ర్జా, సల్మాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టను దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కే. సుష్మ మహేందర్ రెడ్డి వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని శుక్రవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నర సింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆమె వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలువురు సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు అధికారులు, నాయకులు, మిత్రులు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

గ్యాస్ ధరల పెంపుపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-చౌడాపూర్

వంట గ్యాస్ ధరల పెంపునకు నిరసను మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, మహిళలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు, ప్రధాన చౌరస్తలో వంట కార్యక్రమం చేశారు పలువురు మాట్లాడుతూ... పెంచిన ధరలతో పేద ప్రజలపై పెనుబరం పడుతుందని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. జడ్పీటీసీ రాందాస్ నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మందిపాల్ వెంకట్ తెలంగాణ పంచాయతీ ఛాంబర్



కార్యదర్శి కో ఆప్షన్ నెంబర్ జూబేర్,స్థానిక సర్పంచ్ కొత్త రంగారెడ్డి, మఠం రాజశేఖర్, జనార్దన్ రెడ్డి,రవి, శివకుమార్, నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

రంగంపల్లిలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం

నవతెలంగాణ-పరిగి



మండల పరిధిలోని రంగంపల్లిలో 4,5, 6వతేదీ ల్లో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైస్ ఎంపీపీ కావలి సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బొడ్రాయి, నవగ్రహాలు, నాగుల ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి పునర్ ప్రతిష్టిస్తున్నామని, కొత్తగా పోతు రాజు విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్నామని తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

పలు వివాహ శుభకార్యాల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన పలు వివాహ శుభకార్యాలలో తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో తాండూరు వ్యవసాయ మా



ర్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్,తాండూరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు అప్పు నహీం, నాయకులు వెంకట్ రెడ్డి,నరేందర్ గౌడ్, నర్సింలు, శ్రీనివాస్ చారి,నర్సిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని రైతుబంధు మండల అధ్యక్షులు ఖాజాపాషా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు నిరసన తెలిపారు. పెంచిన నిత్యవసర ధరలను, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రవీణ్, నరేష్,ప్రకాష్,ఎర్ర అనంతి, గ్రామస్తులు పాల్గొన్నారు. **నవతెలంగాణ -బంట్వారం**

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మున్సిపల్ కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్, కౌన్సిలర్ లావణ్య భద్రేశ్వర్, అనంతరం లలిత, పట్టణ



అధ్యక్షురాలు ఉమా, పాలసీ అండ్ రీసెర్చ్ కన్వీనర్ శృతి, ఉపాధ్యక్షురాలు హారతి, బషీరాబాద్ మండల అధ్యక్షురాలు వీరమని, ఉపాధ్యక్షురాలు రేణుక, సోషల్ మీడియా కన్వీన ఆకుల శ్రీలత, బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాపూర్‌లో ఆధ్యాత్మిక శోభ

గ్రామానికి నలువైపులా దేవాలయాల నిర్మాణాలతో ఆ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఆ శోభ వెనుక ఓ వ్యక్తి సంకల్పం ఉంది. ఒకటి, రెండు, మూడు ఇలా ఆరు దేవాలయాలు అతనే నిర్మించాడు. గ్రామంలో ఆలయాల నిర్మాణమే తన ధ్యేయంగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నాడు. ఏ మాత్రం చదువుకోని ఒక సాదాసీదా మనిషి అతను. అయితేనేమీ ప్రజల మనసులు గెలుచుకుని సర్పంచ్, ఎంపీటీసీగా గ్రామానికి ఎన్నో సేవలు అందించాడు. గ్రామ అభివృద్ధిలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్నాడు. నిరంతరం గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నాడు. తన సొంత నిధులతో ఆలయాల నిర్మాణాలకు పూనుకున్నాడు. అతడే వడ్డే బాలయ్య. సిద్ధాపూర్‌లో ఆలయాల నిర్మాణం, వడ్డే బాలయ్యకు ఆలయాలపై ఉన్న మక్కువ, గ్రామానికి అతను చేస్తున్న సేవ ఎంత చెప్పినా తక్కువే. సిద్ధాపూర్‌లో నెలకొన్న ఆధ్యాత్మికతపై కథనం.

- నలువైపులా దేవాలయాల నిర్మాణం
- తండ్రి వడ్డే మైసయ్య జ్ఞాపకార్థంగా వడ్డే బాలయ్య నిర్మాణాలకు శ్రీకారం
- సుమారు రూ.కోటీ 80 లక్షల సొంత నిధులతో ఆలయాల నిర్మాణం
- నిర్మాణ దశలో బీరప్ప, మహంకాళి ఆలయాలు



నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన వడ్డే బాలయ్య గతంలో ప్రజల మద్దతుతో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీగా గ్రామానికి అనేక సేవలు అందించాడు. ప్రస్తుతం భార్య వడ్డే తులసమ్మ గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. చదువురాని నిరక్షరాసుడైన ఆలయ నిర్మాణంలోనే తన సంతోషాన్ని వెతుక్కుంటున్నాడు. గ్రామస్తుల మద్దతు, సహకారం కూడగట్టి పలు ఆలయాలను నిర్మించాడు. ప్రస్తుతం బీరప్ప, మహంకాళి ఆలయాలు నిర్మాణ దశలో ఉన్నాయి. గ్రామంలో ఏ ఆలయ నిర్మాణం చేపట్టాలన్న అతని చేతులతోనే నిర్మాణ పనులు ప్రారంభం కావాల్సిందే. గతంలో గ్రామస్తులంతా కలిసి రామాలయం, ఆంజనేయస్వామి ఆలయాలు నిర్మించుకున్నారు. తాను సంపాదించిన దాంట్లో కొంత ఆలయ నిర్మాణాల కోసం వెచ్చిస్తూ ఉంటాడు. ఆలయ నిర్మాణాలు చేపట్టడంలోనే తనకు ఎక్కువ సంతోషాన్ని ఆనందాన్ని కలిగిస్తాయని ఆయన తెలిపారు.

చేపట్టిన ఆలయ నిర్మాణాలు....

సిద్ధాపూర్‌లో వడ్డే బాలయ్య నేటి వరకు మైసమ్మ, పోచమ్మ, నవగ్రహ, కాటమరాయుడు, ఎల్లమ్మ ఆలయాలు నిర్మించారు. విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అప్పట్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయనను అభినందించారు. ప్రస్తుతం రూ.50 లక్షల అంచనా వ్యయంతో బీరప్ప, మహంకాళి ఆలయాలు నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే మే నెల నాటికి ఆలయ నిర్మాణాలు పూర్తి చేసి బీరప్ప పండుగ ఘనంగా జరుపుకుంటామని ఆయన వివరించారు.



ఆలయ నిర్మాణాలు చేపట్టడం నాకు సంతోషం



ఆలయ నిర్మాణాలు చేపట్టడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. మా నాన్న వడ్డే మైసయ్య జ్ఞాపకార్థంగా ఆలయ నిర్మాణాలు చేస్తున్నాను. గతంలో ఎస్‌బిపల్లి రోడ్డులో గల పోచమ్మ గుడి రోడ్డుకు దూరంగా ఉండడంతో భారీ వర్షాలతో రోడ్డు చిత్తడిగా మారి ఇబ్బందిగా ఉండేది. బోనాల ఉత్సవాల సమయంలో మహిళలు అనేక ఇబ్బందులు పడేవారు. వారి ఇబ్బందులు చూసి పోచమ్మ ఆలయాన్ని రోడ్డు పక్కనే నిర్మించాలని సంకల్పించాను. వెంటనే పనులు ప్రారంభించి, గతేడాది గ్రామస్తులు అందరితో కలిసి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నాం. ఇప్పటివరకు నిర్మించుకున్న ఆలయాలకు సుమారు రూ.కోటీ 30 లక్షలు ఖర్చు చేశాను. మరో రూ.50 లక్షల అంచనా వ్యయంతో బీరప్ప, మహంకాళి ఆలయాల నిర్మాణం చేపట్టాను. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే మే నాటికి నిర్మాణం పనులు పూర్తి చేసి బీరప్ప ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటాం.

– వడ్డే బాలయ్య, ఆలయ నిర్మాణాల దాత, మాజీ ఎంపీటీసీ, సిద్ధాపూర్ గ్రామం.

మోడీ సర్కారుకు ఘోరీ కట్టాలి

- పెంచిన గ్యాస్ ధరలపై ఆందోళనలు
- నార్సింగిలో రోడ్డుపై బైటాయించిన కాంగ్రెస్ నాయకులు
- మణికొండలో బీఆర్ఎస్ వంటవార్పు, బండ్లగూడలో నిరసన



నవతెలంగాణ-గండిపేట్

ప్రధాని మోడీ సర్కార్‌కు ఘోరీ కట్టాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. శుక్రవారం గండిపేట్ మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో మంచిరేవుల, నార్సింగి ప్రధాన చౌరస్తాలో ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొర్రా జ్ఞానేశ్వ ర్, గండిపేట్ మండలాధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్, బండ్లగూడ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు. మోడీ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. కాంగ్రెస్ నాయకుల ఆందోళనతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ అయింది. ఈ కార్యక్రమంలో అశోక్‌యాదవ్, కృష్ణారెడ్డి, దుడ్డు కిరణ్‌కుమార్, నవీన్‌కుమార్, లంకల పాపిరెడ్డి, గండియ్య, కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు రాము, అశోక్‌కుమార్, జెల్లి వెంకటేష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



మణికొండలో..

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేశారు. బీజేపీకి ఓటు వేస్తే కట్టెల పోయ్యి వాడే పరిస్థితి వచ్చిందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ సందర్భంగా వంటవార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు శ్రీరాములు, ఎండీ బషీర్, జయరాజు, ఎర్పుల కుమార్, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

బండ్లగూడలో..

బీఆర్ఎస్ బండ్లగూడ కార్పొరేషన్ నాయకులు గ్యాస్ ధరలు తగ్గించాలని జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, మేయర్ మహేందర్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నార్సింగిని ఆదర్శంగా చేస్తాం

- వైస్ చైర్మెన్ వెంకటేష్‌యాదవ్
- ముదిరాజ్ భవనం పనులు ప్రారంభం



నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి మున్సిపాలిటీని అన్నిరంగాల్లో ఆదర్శంగా చేస్తామని వైస్ ఛైర్మెన్ గొర్ల వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్ అరుణజ్యోతి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 7వ వార్డులో ముదిరాజు సంఘం నూతన భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముదిరాజు కులస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు మహిమూద్, డైరెక్టర్ రాజుకు మార్, గొర్ల రమేష్, రాజేష్‌యాదవ్, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఔటర్ రోడ్డుపై రోడ్డు ప్రమాదం

- ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు



నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా నార్సింగి ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈఘటనలో ఒకరు మృతిచెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దఅంబర్‌పేట్ నుంచి గచ్చిబౌలి వైపు టాటాఏస్ వాహనం వెళ్తోంది. నార్సింగి ఔటర్ రింగ్ రోడ్డు వద్దకు రాగానే టాటాఏస్ డివైడర్‌ను వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు మృతిచెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగ్రాతులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని యాకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కలెక్టరేట్‌కు తరలిన అంగన్‌వాడీలు



నవతెలంగాణ-గండిపేట్

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి గండిపేట అంగన్‌వాడీలు తరలివెళ్లారు. అంగన్‌వాడీల యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుధారాణి, మీనా ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరి ష్కారించాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య విగ్రహా ప్రతిష్టాపన



నవతెలంగాణ-గండిపేట

పోచమ్మ టెంపుల్‌లో సుబ్రమణ్య నగబింబా విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. శుక్రవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ 7 వార్డులో కార్పొరేటర్ క్యాతం పద్మావతిపాపయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ మహేందర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ నిర్వహకులు, కాలనీవాసులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మోడీకి రోజులు దగ్గర పడ్డాయి

- గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలి
- కాంగ్రెస్ కౌన్సిలర్ ఉషారాణి



నవతెలంగాణ-గండిపేట్

ప్రధాని మోడీ సర్కారుకు రోజులు దగ్గర పడ్డాయని కాంగ్రెస్ కౌన్సిలర్ కె. ఉషారాణి అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీలో మహిళలతో కలిసి పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలంటూ ఆందోళన చేపట్టారు. వార్డు ఆఫీసు ఎదుట గ్యాస్ బండలతో బీజేపీ, మోడీ సర్కారుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. మోడీ డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. తమ తాళీ పుస్తెలు అమ్ముకుని గ్యాస్ సిలిండర్‌ను కొనాలా అని మహిళలు ప్రశ్నించారు. ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 17 వార్డు మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'సాత్విక్ కుటుంబానికి న్యాయం చేయాలి'



నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి శ్రీ చైతన్య కాలేజీ వేధింపులకు బలైన విద్యార్థి సాత్విక్ కుటుంబానికి న్యాయం చేయాలని ఎన్ఎస్‌యూఐ, లాయర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నార్సింగి మున్సిపల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఎన్ఎస్‌యూఐ, రాష్ట్ర అడ్వకేట్ల సంఘం, హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సాత్విక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు దుడ్డు ప్రణయ్‌కుమార్, అడ్వకేట్ల డివిజన్ డైరెక్టర్, అధ్యక్షులు శరత్‌సింగ్, సంతోష్‌కుమార్, ఎం. శ్రీనివాస్, టీచర్స్ ఫెడరేషన్ నేషనల్ కన్వీనర్ విజయ్‌సింగ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు విశ్వజిత్, అమరేశ్వర్, ఉపేష్, ఉదయ్, బాబుజీ, అరవింద్, రుత్విక్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలస్థాపనతో యువతకు ఉపాధి

- ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి.కృపేష్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కొంగరకలాన్‌లో నెలకొల్పుతున్న పరిశ్రమలతో లక్షలాది మంది యువతకు ఉపాధి లభిస్తుందని ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి.కృపేష్ అన్నారు. సీఎం కేసీఆర్‌ని కలిసి ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియు ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఈ సంస్థ రావడం పట్ల సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫాక్స్ కాన్ సంస్థ రావడం వల్ల ఇబ్రహీంపట్నంలోని యువకులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చొరవతో ఈ పరిశ్రమ ఇబ్రహీంపట్నానికి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు జంగయ్య, ఏఎంసీ వైస్ ఛైర్మన్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ వనం శ్రీనివాస్, మహేందర్, పోచారం ఉప సర్పంచ్ భగీరథసాగర్, వార్డు సభ్యులు గొరిగే రమేష్, చంటి, కుమార్, చందు, శివ, నవీన్, విజయ్, శ్రావణ్, సురేష్ పాల్గొన్నారు.



ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలపై గ్యాస్ భారం

- మోడీ ప్రభుత్వం గద్దె దిగాల్సిందే..
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- మోడీ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం
- గ్యాస్ సిలిండర్లు, వంట చెరుకుతో నిరసన



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

మూడు రాష్ట్రాల్లో ఎన్నికల ముగిసిన వెంటనే మోడీ ప్రభుత్వం దేశ ప్రజలపై గ్యాస్ భారం మోపిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రజలపై భారాలు మోపే మోడీ ప్రభుత్వం గద్దె దిగాల్సిందేనని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలను పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఖాళీ గ్యాస్ బుడ్డీలకు మోడీ ఫొటో అతికించి, వంట చెరుకుతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మోడీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దాహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు అయిపోయిన వెంటనే ప్రతిసారి గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని విమర్శించారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం భారీగా గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన కానుకని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్రం ఈ భారం మోయలేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకట్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, బీఆర్ఎస్ మహిళా మున్సిపల్ అధ్యక్షురాలు నల్లబోలు మమతాశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ పి.కృపేష్, కౌన్సిలర్లు మంగ, సుజాత, మంద సుధాకర్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు భరత్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు బూడిద రాంరెడ్డి తదితరులున్నారు.



ఇబ్రహీంపట్నం కేంద్రంగా పరిశ్రమల స్థాపన

- కొంగరలోని 300 సర్వే నెంబర్‌లో 200ఎకరాలు
- ఏడాదిలో 50వేల ఉద్యోగాల కల్పన
- వచ్చే పదేళ్లలో 10లక్షల మందికి ఉద్యోగాలు
- ప్రభుత్వంతో ఫాక్ష కాన్ సంస్థ ఒప్పందం
- స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం కేంద్రంగా పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. కొంగరకలాన్‌లోని 300 సర్వే నంబర్‌లోని 200 ఎకరాల్లో రూ.3500కోట్లతో ఫాక్స్ కాన్ సంస్థ ఏర్పాటు కానుందన్నారు. ఏడాది కాలంలోనే లక్ష మందికి ఉపాధి లభించనుందన్నారు. శేరిగూడలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన కంపెనీ ఫ్యాక్స్ కాన్ ఎలక్ట్రానిక్స్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కొంగరకలాన్‌లో తమ నూతన యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక ఫాక్స్ కాన్ కంపెనీ చైర్మన్ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రిని ఐటీ శాఖ మంత్రిని కలిసి ఫ్యాక్స్ కాన్ కంపెనీ తెలంగాణ రాష్ట్రంలో కొంగరకలాన్ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నట్టు ఒప్పందం చేసుకున్నదన్నారు. అనంతరం సంస్థ ప్రతినిధులు కొంగరకాలాన్‌లోని ఫాక్స్ కాన్ ఏర్పాటు చేయనున్న భూములను పరిశీలించినట్టు చెప్పారు. ఫాక్స్ కాన్ కంపెనీ రూ.3500 కోట్లతో తమ యూనిట్లను ఏర్పాటు చేస్తుందన్నారు. వచ్చే పదేండ్లలో సుమారు పది లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. వచ్చే ఏడాదిలోపు దాదాపు లక్ష మందికి ఈ కంపెనీలో ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలోని ఏర్పాటు చేస్తున్న ఫార్మాసిటీతో కొన్ని లక్షల ఉద్యోగాలు యువతకు లభిస్తాయని ఆయన చెప్పారు. ఇంకా అనేక పరిశ్రమలు రావాల్సి ఉందని చెప్పారు. ఎలిమినేడులోని 600ఎకరాలు, తాళ్లగూడలోని 400ఎకరాల్లో కాలుష్యం లేని ఐటీ కంపెనీలు రానున్నాయన్నారు. ఆ కంపెనీలను సాదరంగా స్వాగతిస్తున్నామని చెప్పారు. పదో తరగతి మొదలుకుని డిగ్రీలు చేసిన నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. ప్రత్యేకంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అత్యధికంగా పరిశ్రమల కన్పనకు కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ కర్నాటి రమేష్, పార్టీ మండల అధ్యక్షులు బుగ్గరాములు, మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకట్‌రెడ్డి, నాయకులు కాయితి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకులు రాజ్‌కుమార్ ఉన్నారు.

జిల్లా కలెక్టరేట్‌కు బస్సు సౌకర్యం

- మరిన్ని ఆర్టీసీ ట్రిప్పులు పెంచాలి
- మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నుంచి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసి కోరిన వెంటనే 4 ట్రిప్పులు వేశారని బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ తెలిపారు. ఇటీవల కొంగరకలాన్ గ్రామం ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో నిర్మించిన కొత్త కలెక్టర్ కార్యాలయానికి ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్రహీంపట్నం నుంచి ఆర్టీసీ బస్సులు నడపాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు ఇటీవల వినతి పత్రం అందజేశామన్నారు. ఈ మేరకు స్పందించిన ఎండీ కలెక్టర్ కార్యాలయానికి బస్సులు నడపాలని ఆదేశాలు ఇవ్వడంతో వారం రోజుల క్రితం ఇబ్రహీంపట్నం నుండి 4 ట్రిప్పులు వేశారని చెప్పారు. ఇందుకు ఆర్టీసీ ఎండీ, డిపో అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బస్సులు వేయడంతో ఇబ్రహీంపట్నం డివిజన్ ప్రాంత ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పుడు వేసిన బస్సు ఇబ్రహీంపట్నం నుంచి ఉదయం 6, 10గంటలకు మళ్లీ మధ్యాహ్నం 2, సాయంత్రం 6గంటలకు వేశారని చెప్పారు. ఈ బస్సు ట్రిప్పులు ప్రజలకు అనుకూలమైన సమయంలో లేవని ఉద్యోగులు వచ్చిపోయే సమయానికే ఉన్నాయని చెప్పారు. ఉదయం 6 గంటల సమయంలో కలెక్టర్ కార్యాలయం తెరవరని 10 గంటలకు అధికారులు అప్పుడప్పుడే వస్తుంటారని చెప్పారు. ఆ సమయాల్లో ప్రజలు వెళ్ళలేరని చెప్పారు. మధ్యాహ్నం 2గంటలకు పోవడానికి, సాయంత్రం 6గంటలకు కలెక్టర్ కార్యాలయం మూసివేస్తారని చెప్పారు. ప్రజలకు అనుకూలమైన సమయాల్లో ఇబ్రహీంపట్నం నుంచి ప్రతీ గంటకు ఒక ట్రిప్పు పోయేలా ఒక సెటిల్ బస్సును తిప్పాలని కోరారు.



పెంచిన గ్యాస్ ధరలను ఉప సంహరించాల్సిందే..



- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

నవతెలంగాణ- శేరిలింగంపల్లి

వంట గ్యాస్ వినియోగదారులకు ఇబ్బందులు కలిగిస్తూ పెంచిన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. రోడ్లపై ధర్నాలు, వంట వార్పు నిర్వహించారు. ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుద్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అనుబంధ, బస్తి కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి డివిజన్‌లో...

గచ్చిబౌలి డివిజన్ పార్టీ కార్యాలయం ఎదుట మహిళలు, కార్యకర్తలతో కలిసి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నిరసన కార్యక్రమం చేపట్టారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. వార్డ్ మెంబర్లు రాగం జంగయ్య యాదవ్, నరేష్, అంజమ్మ, చెన్నం రాజు, రమేష్‌గౌడ్, నారాయణ, భిక్షపతి, సుధీర్, ఫయాజ్, జగదీశ్, ఖాదర్ ఖాన్, అరుణకుమారి, సుగుణ, మాధవి పాల్గొన్నారు.



పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

పెంచిన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వము గ్యాస్ సిలిండర్ పైన భారీగా ధర పెంచిన సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నవాబుపేట్, శంకర్ పల్లి, శంకర్ పల్లి మునిసిపల్, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్ మండలాల బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... కేంద్ర ప్రభుత్వం విచక్షణ రహితంగా వంట గ్యాస్ ధరలు పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తుందని ఆరోపించారు. ఈ నిర్ణయం వల్ల గ్యాస్ బండను నిరుపేదలు కొనలేని దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని



వెనక్కి తీసుకొని వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణా రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు మాలతి కృష్ణారెడ్డి, ఐదు మండలాల జెడ్పీటీసీలు ఎంపీపీలు, మండల అధ్యక్షులు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇబ్రహీంపట్నంలో జిల్లా సదస్సు

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు రావుల జంగయ్య

నవతెలంగాణ-మంచాల



నేడు ఇబ్రహీం పట్నం డాగ్ బంగ్లాలో ఉదయం 10 గంటలకు జిల్లా సదస్సు నిర్వహి స్తున్నట్టు ఈ సదస్సుకు కు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు రావుల జంగయ్య పిలుపునిచ్చారు. శుక్ర వారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాటా ్లడుతూ రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో జరుగు జిల్లా సదస్సుకు జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు..

పిల్లల కల సాకరమైన వేళా.. తల్లి ఆనందోత్సాహం

- తల్లికి కంటి పరీక్షలు చేసిన కూతురు
- బూర్గుల పీహెచ్‌సీ పరిధిలో ఆవిష్కృతమైన తల్లి మురిపెం

నవతెలంగాణ-షాద్ నగర్

అల్లారుముద్దుగా పెంచి ప్రయోజకులను చేయాలని ఎన్నో ఒడిదుడుకులను, ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని కన్న పిల్లల కలలను సహకారం చేసేందుకు నిత్యం పరితపించిన ఆ కన్నతల్లి మురిపెం తన కూతురు కన్న కల సాకారమైన వేళ ఆనందోత్సవానికి అవధులు లేవు. తాము ఎదుర్కొన్న ఒడిదుడుకులు అడ్డంకులను ఒక్కసారిగా పటాపంచలు చేసింది. అవును తన ముగ్గురు కూతుళ్లను ఎన్నో ఆర్థిక ఇబ్బందులతో సహవాసం చేస్తూ ప్రయోజకులను చేసింది. ఈ క్రమంలో ఎన్నో ఆస్తులను అంతస్తులను కోల్పోతున్న బాధపడలేదు.పిల్లలు అనుకున్న లక్ష్యాలను చేరుకున్న వేళ కోల్పోయిన ఆస్తులను, అంతస్తులను ఆర్థిక ఒడిదుడుకులను మురిపింపజేసేలా కూతురు వైద్య వృత్తిలో చేరి కూతురిచే పరీక్షలు చేయించుకుంటున్న క్రమంలో కన్నతల్లి ఆనందంతో ఉబ్బి తబ్బివైపోయింది. తల్లి కూతుళ్ళ మధ్య జరిగిన ఈ అనన్య ఆనందోత్సవం చూపరులను కూడా ఆనంద





భాష్పాలను కార్చేలా చేసింది.

ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బూర్గుల పీహెచ్‌సీ ఆరోగ్య కేంద్రంలో ఇటీవలే వైద్యురాలిగా విధులు చేపట్టిన వైద్యురాలు శ్వేత తన తల్లి యాదమ్మను కంటీ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న క్రమంలో ఈ కన్న పేగు ఆవిష్కృతమైంది. నరసింహ, యాదమ్మల దంప తులకు ముగ్గురు ఆడపిల్లలు తమకున్న కొద్దిపాటి వ్యవసాయ పొలంలో సాగు చేస్తూ ఇద్దరు కూతుర్లని వైద్య విద్యలో చేర్పించారు. పెద్ద కూతురు ఓ ప్రయివేట్ స ం స్థ లో ఉద్యోగం సాధించగా, రెండోవ కూతురు వైద్య,విద్య పూర్తి చేసి బూర్గుల పిహెచ్సిలో వైద్య రాలిగా ఉద్యోగం సాధించింది. కన్న వారు తమను ప్రయోజకులను చేస్తున్న క్రమంలో వారు పడ్డ ఇబ్బందులు, ఎదుర్కొన్న సమస్యలు నేటికి కండ్ల ముందు కదాలడుతున్నాయి. అలా వారు పడ్డ తాపత్రయమే నేడు మా ఈ విజయం అంటూ అక్కడ ఉన్నవారికి తల్లిదండ్రులు పడ్డ కష్టాన్ని ఆ కూతురు చెప్పిన తీరు కన్న పేగు ఆత్మీయతను కండ్లకు కట్టింది.

పులిమామిడిలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుసాపన



నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండలంలోని పులిమామిడి గ్రామంలో

శుక్రవారం శ్రీ శివరామ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి ఆలయ నిర్వాహకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా.నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు పీసీసీ మెంబర్‌దెప. భాస్కర్‌రెడ్డి, బడంగ్‌పెట్ మేయర్ పీసీసీ మెంబర్ చిరిగింత పారిజాత నర్సింమారెడ్డి పూజా కార్యక్రమంల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ యెల్మటీ ఆమరేందర్‌రెడ్డి, మాజీ జిల్లా ఫ్లోర్ లీడర్ ఎనుగు. జంగారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సబావత్ కృష్ణానాయక్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బుక్క ప్రశాంతి పాండురంగారెడ్డి, గంగవరం మల్లయ్య, కార్పొరేట్ చల్లాబాల్ రెడ్డి, రాళ్లగుడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి మౌనిక సుదర్శన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ అఫ్జల్ బెగ్,మాజీ యూత్ ప్రెసిడెంట్ ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ ఆనెగోని పాండు గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ బోక్క.దీక్షత్ రెడ్డి, ఆంజనేయులు రంజిత్, ఆలెటి ప్రభు, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, పాండు నాయక్, బోక్క.దేవేందర్ రెడ్డి, పాపగల్ల సుధాకర్, నరేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, బండ శ్రీశైలం, బ్యాగరి గణేష్, వత్తుల నారాయణ, మాజీ ఉపసర్పంచ్ మునగల రమేశ్, తిమ్మగల్ల మహేందర్, పాపగల్ల రవీందర్, పాపగల్ల యాదయ్య, చిన్నరాజు జాల పాండు, తిమ్మగల్లశేఖర్ పులిమామిడి గ్రామస్తులు పాల్గొన్నారు.



ఉప్పల సేవా కార్యక్రమాలు అభినందనీయం : సర్పంచ్

నవతెలంగాణ-మాడ్గుల

ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని కలకొండ గ్రామ సర్పంచ్ గొర్రె రవీందర్ రెడ్డి అన్నారు. గ్రామంలో శుక్రవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 245 మందికి ఉచితంగా మందులు అందజేశారు. ఉప్పల ట్రస్ట్ చైర్మన్,తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ తనయుడు డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. కామినేని హాస్పిటల్ డాక్టర్లకు, జడ్పీటీసీ వెంకటేష్ అన్నకు సరర్పంచ్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలమ్మ మాజీ ఎంపీటీసీ యాదయ్య, కామినేని హాస్పిటల్ డాక్టర్ రోహిణి డాక్టర్ యశ్వంత్ డాక్టర్ విష్ణు డాక్టర్ సరిత నవ్య , సర్పంచ్ హనుమాన్ నాయక్ సుశీల, వడ్డేమోని శేఖర్ , ఆర్కపల్లి ఉపసర్పంచ్ బిక్కు, సాటు మహేష్, శ్రీశైలం, చరణ్, రాజు, శీను, రమేష్, వార్డు మెంబర్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వంటింటి కష్టాలు మరింత పెంచుతున్న కేంద్ర ప్రభుత్వం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి
- మాడ్గులలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-మాడ్గుల

మహిళల వంటింటి కష్టాలను మరింత పెంచుతున్న మోడీ ప్రభుత్వానికి మహిళల ఉసురు తగలడం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి అన్నారు. బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్లపై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ, ధర్నా , నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మాడుగుల గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకముందు దేశ వ్యాప్తంగా సిలిండర్ ధర రూ.400 మాత్రమే ఉన్న సిలిండర్ ధర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిలిండర్ ధరలను రూ.1200లకు పెంచిందని దుయ్యబట్టారు. దేశాన్ని లూటీ చేసి విదేశాలకు పారిపోతున్న కార్పొరేట్ శక్తులకు వేలకోట్ల రాయితీలు కల్పిస్తున్న మోడీ ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరించేందు మాత్రం సిలిండర్, వంటనూనె, పప్పు దినుసులు, పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ పేదల ఉసురు పోసుకుంటుందన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో సిలిండర్ ధర పెంచితే ప్రధానికి గాజులు పంపిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ప్రస్తుతం ప్రధాని మోడీకి గాజులు ఎందుకు పంపించడం లేదని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లోకి వచ్చే బీజేపీ నేతలను పెంచిన నిత్యావసర సరుకులు, సిలిండర్ ధరలపై మహిళలు ప్రశ్నించాలన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పీఎస్ ఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, ఎంపీటీసీ వెంకటయ్య, మాడుగుల సర్పంచ్ అంబల్ల జంగయ్య గౌడ్, చంద్రయన్ పల్లి సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, రుద్రాక్షల పార్వతమ్మ, మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, సీనియర్ నాయకులు లాలయ్య గౌడ్, కృష్ణారెడ్డి, శుద్ధపల్లి శ్రీనివాస్, మస్నా విష్ణు, సురమల్ల చెన్నయ్య, నాగిల్ల మహేష్, అన్నపాక మహేష్, వడ్డేమోని శ్రీను పాలకుర్ల అశోక్ మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్య, వైద్యం,ఉపాధితో పాటు ఆలయాల అభివృద్ధికి సహకారమందిస్తాం

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





నవతెలంగాణ-మాడ్గుల

ప్రజలకు అవసరమైన విద్యా, వైద్యం, ఉపాధితో పాటు ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఈధమ్మ దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు రాఘవేందర్ రెడ్డికి డప్పులు, బ్యాండ్ మేళాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ సభ్యుల, గ్రామప్రజల కోరిక మేరకు ఆలయానికి పెయింటింగ్ కలర్స్ వేయిస్తామని , భవిష్యత్ లో ఇతర బడి, గుడుల అభివృద్ధి , వైద్య పరంగా నిరుపేదలకు సహాయ సహకారాలు అందించేందుకు ఎలప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్, ఆలయ కమిటీ సభ్యుడు వరికుప్పల యాదయ్య, సభ్యులు వరికుప్పల ఈదమయ్య,గండికోట నర్సింహా, డేరంగుల కృష్ణయ్య, వరికుప్పల శ్రీకాంత్, వరికుప్పల వెంకటయ్య, వార్డు మెంబర్ అన్నేపాక కిరణ్, గండికోట ఈశ్వర్, మోహన్, శ్రీనివాస్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి వేతనం అందజేత



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

పేద విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో తమ ఆర్‌కెవై టీం ద్వారా గౌరవ వేతనం ఇస్తూ ఉపాధ్యాయుడిని నియమించినట్టు మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ తెలిపారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని మక్త మహబూబ్‌పేట్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున సొంతంగా విద్యా వాలంటీర్‌ను నియమించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండె గణేష్ ముదిరాజ్, జె.రాము, ఉపాధ్యాయులు రాజు, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

భోజన విరామ సమయంలో ఆర్టిజన్స్ నిరసన



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందిని ఆర్టిజెన్సుగా గుర్తించాలని సైబర్ సిటీ రాజేంద్రనగర్ సర్కిల్ ఆఫీస్‌ల ఎదుట శుక్రవారం భోజన విరామ సమయ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పీఆర్సీ, ఈపీఎఫ్ టు జిపిఎఫ్, ఆర్టిజన్ కన్వర్షన్ మిగిలిపోయిన 6500 మందిని ఆర్టిజన్‌గా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సిటీ సెక్రెటరీ లెనిన్, ట్రెజరర్ నగేష్, స్టేట్ కమిటీ మెంబర్ పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు చదువుల్లో రాణించాలి'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

విద్యార్థులు చదువుల్లో రాణించాలని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి సూచించారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని మసీద్ బండలో గల జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో సంధయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటిరీయల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవికుమార్‌యాదవ్, మాదాపూర్ డివిజన్ బీజేపీ నేత రాధాకృష్ణ, కంచర్ల ఎల్లేష్, చేవెళ్ల పార్లమెంట్ కో-కన్వీనర్ తొట్ల భరత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంత్ రెడ్డి, సీనియర్ నాయకులు, రంగస్వామి ముదిరాజ్, నరసింహులు, రమేష్, లడ్డు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా సమక్షంలో వార్డ్ మెంబెర్ అంజమ్మ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ మధురానగర్‌కి చెందిన పలువురు మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సాయిబాబా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ నరేష్, రమేష్‌గౌడ్, సుగుణ, మాధవి పాల్గొన్నారు.



ఫాక్స్ కాన్ ఏర్పాటులో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ చొరవ

- బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొత్త అశోక్ గౌడ్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కొంగరకలాన్‌లో ఫాక్స్ కాన్ సంస్థ ఏర్పాటులో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ చొరవ ఎనలేనిదని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొత్త అశోక్ గౌడ్ అన్నారు. కేవలం ఫాక్స్ కాన్ సంస్థ మాత్రమే కాకుండా బంగారు శుద్ధి కర్మాగారం వెయ్యి పడకల ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేశారని చెప్పారు ఈ మేరకు కొంగరకలాన్‌లో ఫాక్స్ కాన్ సంస్థ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. కొంగరకలాన్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో కార్యకర్తలు స్వీట్లు పంచుకుని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంగరకలాన్ గ్రామంలో 300 సర్వే నెంబర్లు టీఆర్ఎస్ ప్రభుత్వం రైస్ హబ్‌కు ప్రకటించిందన్నారు. స్థానిక ఇబ్రహీంపట్నం ఎంపీపీగా కొత్త అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజల సహకారం తీసుకుని నాటి భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ సహకారంతో రైస్ హబ్ రద్దు చేయించినట్టు తెలిపారు. 300 సర్వే నెంబర్లు కలెక్టరేట్, వెయ్యి పడకల హాస్పిటల్, బంగారు శుద్ధి కర్మాగారం, 196 ఎకరాలలో ఫాక్స్ ఎలక్ట్రానిక్ కంపెనీ రావడానికి కృషి చేసినట్టు తెలిపారు. కొంగరకలాన్ ప్రజల తరపున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భువనగిరి పార్లమెంటు కో కన్వీనర్ ఆదిభట్ల మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్ రాములు మాట్లాడుతూ.. ఆదిభట్ల మున్సిపాలిటీలోనే టాటా ఎవరో స్పేస్, టిసిఎస్ కంపెనీలు వచ్చాయన్నారు. ఈ కంపెనీల్లో స్థానికులకు ఏ ఒక్కరికి ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మారారని అన్నారు స్థానిక ఎమ్మెల్యే మాత్రం చొరవ చూపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్, జిల్లా గీత సెల్ కన్వీనర్ లక్ష్మీపతిగౌడ్, ఉడుతల అశోక్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండిగా తిరుమలేష్ యాదవ్, ఓబీసీ కార్యదర్శి దండు ప్రభాకర్ గౌడ్, పాతపట్నం మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు సిద్ధగోని గణేష్‌గౌడ్, ఆదిభట్ల మున్సిపాలిటీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీదేవి, యువమోర్చా అధ్యక్షులు వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రావుల మహేష్, అధ్యక్షులు వసంత్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, నరసింహ, భారత్, కేశవులు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- హైదరాబాద్ రంగారెడ్డి ప్రాంతీయ సమన్వయాధికారి సమన్వయాధికారి డాక్టర్ శారద వెంకటేష్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అడ్మిషన్లు, గురుకుల డిగ్రీ కళాశాల 2023- 24 సంవత్సరానికి గల అడ్మిషన్ల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్నట్టు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల ప్రాంతీయ సమన్వయాధికారి డాక్టర్ శారదా వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సీఓఈ పరీక్ష జిల్లాలోని తొమ్మిది కేంద్రాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, డిగ్రీ గురుకుల ప్రవేశ పరీక్ష జిల్లాలోని రెండు పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని వివరించారు. ఇంటర్మీడియ ట్‌కు సంబంధించి కొత్తగడి, వికారాబాద్ బాలికల గురుకుల పాఠశాల, మోమిన్‌పేట్ బాలికల గురుకుల పాఠశాల (పాత కలెక్టరేట్), కోకట్ బాలికల గురుకుల పాఠశాల, శివారెడ్డిపేట్ బాలుర గురుకుల పాఠశాల (అనంతగిరి పల్లి), కొడంగల్ బాలు ర గురుకుల పాఠశా ల, బంట్వారం బాలుర గురుకుల పాఠశాల(తోల్ కట్ట), పెద్దేముల్ బాలుర గురుకుల పాఠశాల (శ్రీ కార్ ఉపకా ర్ కాలేజ్, అంతారం రోడ్డు, తాండూర్) పరిగి బాలుర గురుకుల పాఠశాల, వికారా బాద్ డిగ్రీ గురుకుల కళాశాలలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. డిగ్రీకి సంబంధించి కొత్తగడి, వికారాబాద్ బాలికల గురుకుల పాఠశాల, డిగ్రీ కాలేజ్, వికారాబాద్ గురుకుల కళాశాల లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, విద్యార్థులు పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని సూచించారు.

అంచమడుగు పూడ్చి వేసిన రియల్ ఎస్టేట్

- వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కేబి దొడ్డి గ్రామస్తుల డిమాండ్
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని మల్కారం రెవెన్యూ పరిధిలో గల అంచమడుగు పూడ్చివేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై అక్రమంగా ఎన్వోసీ ఇచ్చిన ఇరిగేషన్ ఇరిగేషన్ అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, కాలువ పునరుద్ధరించాలని మండల పరిధిలోని కె బి దొడ్డి గ్రామస్తులు డిమాండ్ చేశారు. అంచమడుగు పూడ్చివేత అడ్డుకొని వెంటనే పోసిన మట్టిని ఎత్తేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం రెవిన్యూలో సర్వేనెంబర్ 65, 66, 78, , 77, 79, 75 , లలో 71 ఎకరాల 22 గంటల భూమి ఈసీ వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న ఈ భూమిలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు భారీ వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఇందులో 20 ఎకరాల 16 గుంటలకు ఇరిగేషన్ శాఖకు ఎన్‌ఓసి కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఈ భూమిలో ఇరిగేషన్ సూపరింటెండెంట్ హైదర్‌ఖాన్ కేవలం 15 గుంటలు మాత్రమే బఫర్ జోన్ లో వెళ్తుందని ఇటీవల ఎన్‌ఓసి ఇచ్చారని తెలిపారు. 111 జీవో నిబంధనలు పట్టించుకోకుండా అక్రమార్కులతో కుమ్మక్కైన రెవెన్యూ ఇరిగేషన్, పంచాయతీ అధికారులు పరోక్షంగా ప్రత్యక్షంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహకరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం రెవెన్యూ అధికారులకు అంచమడుగు పూడ్చివేతపై గ్రామస్తులు ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ అంచమడుగు కాలువ ప్రభుత్వ నక్షలో ఉందని ఇది ఈసి వాగు నుంచి ఒకచోట వేరుపడి భారీ వరదతో ప్రవహించి తిరిగి ఈసీ వాగులో కలుస్తుందని అన్నారు. వర్షాకాలంలో ఉదతంగా ప్రవహించే ఈసీ వాగు అంచమడుగు కాలువ ఎన్‌ఓసి ఉందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాత్రి పగలు తేడా లేకుండా లారీలలో మట్టి తెచ్చి జెసిబి లతో పూడ్చి రోడ్డుగా వేసుకున్నారని తెలిపారు. ఈ కాలువ పూడ్చివేస్తే పక్కనే ఉన్న కేబీదొడ్డి గ్రామంలోకి వరద నీరు వచ్చి మునిగుతుందని తెలిపారు. ప్రజలను నీళ్లలో ముంచేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారులు కుమ్మక్కై దౌర్జన్యంగా కాల్వ పూర్తి చేశారని తెలిపారు. ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా అక్రమార్కులకు కొమ్ము కాసిన ఇరిగేషన్ అధికారులపై నిర్లక్ష్యంగా ఉన్న స్థానిక రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నర్సింహ, కే.హరి శంకర్, బి.లక్ష్మణ్, కే.లక్ష్మి, కే.స్వప్న, కే.రాజు, రోజా, కే.శ్రీ రాములు, మాధవి, కే.కుమార్, జి.సుమిత్ర, కె.లత, బి.సునీత, బి.మైసమ్మ, బి. అశోక్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య, నారాయణ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి

- జాగృతి విద్యార్థి విభాగం డిమాండ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శ్రీ చైతన్య, నారాయణ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని జాగృతి విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది. హైదరాబాద్ నార్సింగ్ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న సాత్విక్ అనే విద్యార్థి క్లాస్ రూమ్ లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనకు నిరసనగా కళాశాల ఎదుట భారత్ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ జాగతి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పసుల చరణ్, జీహెచ్ఎంసీ కన్వీనర్ అనంతుల ప్రశాంత్ మాట్లాడుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత్‌జాగృతి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అర్చన సేనాపతి, రాష్ట్ర నాయకులు, ధీరజ్‌రావు, డాక్టర్ కృష్ణ, నరేందర్‌యాదవ్, రాము యాదవ్, కలకండ్ల శ్రీనివాస్, సంతోష్, మనోజ్, లావణ్య, ఫానీధర్ నాయక్ పాల్గొన్నారు.

గ్యాస్ ధరల భారాన్ని తగ్గించాలి

- జాతీయ చేనేత మహిళ ప్రధాన కార్యదర్శి గూడ లావణ్య

నవతెలంగాణ-మియాపూర్

పేద ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోపిన గ్యాస్ ధరల భారాన్ని వెంటనే తగ్గించాలని జాతీయ చేనేత మహిళ ప్రధాన కార్యదర్శి గూడ లావణ్య అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్‌లో శుక్రవారం పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక, చిట్టి, అనిత, హారిక, కల్పన, కాశమ్మ,, వినీలలి, మహిళలు పాల్గొన్నారు.



వంట గ్యాస్ ధరలు తగ్గించకపోతే బీజేపీకి తగిన గుణపాఠం చెప్తాం

- ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్
- శంషాబాద్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ ధర్నా
- ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ శంషాబాద్

బీజేపీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించకపోతే తగిన గుణపాఠం చెప్తామని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్‌గౌడ్ హెచ్చరించారు. రోజురోజుకూ ధరలను పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పిలుపు మేరకు శుక్రవారం శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కే.సుష్మ మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, జడ్పీటీసీ నీరటి తన్విరాజు, వైస్ ఎంపీపీ నీలం మోహన్, బీఆర్ఎస్ మున్సిపల్ మండల అధ్యక్షులు దూడల వెంకటేష్‌గౌడ్, చంద్రారెడ్డి, గణేష్ గుప్తా, జాంగిర్ ఖాన్, దండు ఇస్తారి, సిహెచ్ దేవిక, జగన్, రమేష్‌యాదవ్, పోగాకు గోపాల్, మంచర్ల మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యారు : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అడ్డుకుంటున్న క్రమంలో కాంగ్రెస్ శ్రేణులు బలవంతంగా నేషనల్ హైవేపై నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ క్రమంలో సివిల్ డ్రెస్‌లో ఉన్న పోలీసు కాంగ్రెస్ కార్యకర్తపై చేయి చేసుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల ధర్నాకు సపోర్ట్ చేస్తూ ప్రతిపక్ష పార్టీల ధర్నాను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ కుమ్మక్కై ధరలు పెంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, పీఎస్ సంజయ్ యాదవ్, ఎస్.రాములు నాయక్, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.





అగ్రిగోల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకుని పంచాలి

- బాధితులకు న్యాయం చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ధర్నా

నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు పంచాలనీ, లేదంటే తామే స్వాధీనం చేసుకుని బాధితులకు పంచుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాల మల్లేష్ అధ్యక్షతన శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది డిపాజిట్ దారులు అగ్రిగోల్డ్ సంస్థకు రూ.500 కోట్లు డిపాజిట్ చేసినట్టు తెలిపారు. అగ్రిగోల్డ్ ఆస్తులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రూ.,1000కోట్ల పైగానే ఉన్నా యనీ, ఈ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు డబ్బులు, ప్లాట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఐ, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఆ ఆస్తులను స్వాధీనం చేసుకుని బాధితులకు పంచుతామని హెచ్చరించారు. మొత్తం అని రాష్ట్రాల్లో 32 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉండగా, ఒక్క తెలంగాణలోనే 5 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఆ ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేల లోపు ఉన్న డిపాజిట్‌దారులకు తిరిగి చెల్లించారని గుర్తు చేశారు. అలాగే తెలంగాణలో కూడా కొంత మేరకైనా బాధితులకు డబ్బులు చెల్లించి ఊరట కల్పించాలని కోరారు. లేదంటే బాధితులను కూడగట్టి ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాల మల్లేష్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రానున్న కాలంలో దశలవారీగా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వైట్ కాలర్ నేరస్తులు పచ్చిగా మోసం చేశార న్నారు. సమస్యలను పరిష్కరించకుంటే ప్రజాపోరాటాలకు వెళ్తా మన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే న్యాయం చేయాలనీ, అగ్రిగోల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలనీ, బాధితులకు డబ్బు లు చెల్లించాలనీ, చనిపోయిన అగ్రిగోల్డ్ బాధితులకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు తేదీన ఉదయం 10 గంటలకు హిమాయత్‌నగర్‌లో భిక్షాటన చేస్తామని తెలిపారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

- నిమ్స్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్‌లో సీనియారిటీ ప్రకారం కాంట్రాక్టు కార్మికు లను పర్మినెంట్ చేయాలని నిమ్స్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన నిమ్స్ ఆస్పత్రి కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన లేబర్ కమి షనర్ కార్యాలయం వద్ద ధర్నా చేయాలనీ, 7 నుంచి నల్లబ్యాడ్జీలు ధరించి సమస్యలు పరిష్కారమయ్యేంత వర కు వివిధ రూపాల్లో ఆందోళన చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. 2019 ఏప్రిల్ నుంచి పెరిగిన వీడీఏ అమలు చేయాలనీ, ఏరియర్స్ చెల్లించాలన్నారు. రిటైర్డ్ కార్మికుల కు నిమ్స్‌లో ఉచితం వైద్యం అందించాలనీ, గ్రాడ్యుటీ ఇవ్వాలని కోరారు. 306 డ్రాఫ్ట్ జీవోను గెజిట్ చేసి కనీస వేతనం రూ.26వేలు ఇచ్చే విధంగా నిర్ణయించాలని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులను ఎఫ్ కేటగిరి నుంచి డీ కేటగిరికి మార్చాలనీ, ఏడాది నిండిన కార్మికులకు 18 ఈఎల్, 12 సీఎల్, 12 పండుగ, జాతీయ సెలవులు ఇవ్వాలనీ, ఏడాదికి రెండు జతల డ్రెస్సులు, బూట్లు, మహిళలకు రెండు జతల చీరలు, జాకెట్లు, యాప్రాన్స్, బట్టలకు సంబంధించిన కుట్టుగూలి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిమ్స్‌కు పర్మినెంట్ డైరెక్టర్‌ను నియమించాలని కోరారు.

సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కాలేరు కృతజ్ఞతలు

నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పరు చుకుని దశాబ్దాలుగా జీవిస్తున్న ఇతర రాష్ట్రాల, ప్రాంతాల వారి సాహిత్య, సంస్క తీ సాంప్రదాయాలను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందనీ, వివిధ వర్గాలతో గంగా జమునా తహెజీబ్‌కు ప్రతీకగా కొనసాగు తున్న హైదరాబాద్ జీవన విధానాన్ని నిలుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి కొనసాగుతూనే ఉంటుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కన్నడిగుల కోసం హైదరాబాద్‌లో గల సాహిత్య వేదికను పునరుద్ధరించాలని సీఎం కేసీఆర్ నిర్ణ యించారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా నివసిస్తున్న కర్నాటక వాసులు, అంబర్ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ విజ్ఞప్తి మేరకు సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. కాచిగూడలో గల 'కర్నాటక సాహిత్య మందిర' పునర్నిర్మాణం కోసం రూ. 5 కోట్లను సీఎం మంజూరు చేశారు. ఈ దిశగా చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యేను అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. సాహిత్య సాంస్కతిక కార్యక్రమాల తోపాటు కమ్యూనిటీ అవసరాల కోసం వినియోగించుకునే విధంగా మౌలిక వసతులను ఏర్పాటు చేసి ఆడిటోరియాన్ని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యేకు సూచించారు. తమ విజ్ఞప్తి మేరకు రూ.5 కోట్లను మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శుక్రవారం ప్రగతి భవన్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

5న సీఓఈ ఎంట్రన్స్ పరీక్షకు పూర్తి ఏర్పాట్లు

- హాజరుకానున్న 480 విద్యార్థులు
- పరీక్షా కేంద్రానికి గంట ముందే రావాలి
- నార్సింగ్ ప్రిన్సిపాల్ కృపావరం

నవతెలంగాణ-గండిపేట్

ఈనెల 5న సీవోఈ 2023 ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించేందుకు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కృపావరం తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో చేరేందుకు సీఓఈ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వెస్ట్ జోన్ రంగారెడ్డి నార్సింగి బాలికల పాఠశాల, కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎంట్రెన్స్ పరీక్ష రాసేందుకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా అన్ని వసతులను ఏర్పాటు చేశామన్నారు. నార్సింగ్ కేంద్రానికి 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్టు తెలిపారు. వీరందరూ ఎంపీసీలో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న వారై ఉండాలన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షా కేంద్రానికి సమయానికి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. పరీక్షా కేంద్రానికి గంట ముందే రావాలన్నారు. మెహిదీపట్నం నుంచి 123 బస్సు నెంబర్ కలిగిన ఆర్టీసీ బస్సు ఎక్కితే పరీక్షా కేంద్రం గేటు ముందే దిగవచ్చున్నారు. పరీక్షా కేంద్రానికి వచ్చేటప్పుడు బ్లూ పెన్ వాటర్ బాటిల్ హాల్ టికెట్ తప్పనిసరి తీసుకొని రావాలన్నారు.



పేదల కష్టాలు తీరాలంటే కేసీఆర్ ప్రధాని కావాలి



- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్ల నందు

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

పేదల కష్టాలు తీరాలంటే కేసీఆర్ ప్రధాని కావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్ల నందు అన్నారు. శుక్రవారం పార్టీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ... దేశాన్ని బీజేపీ ప్రభుత్వం దోచుకుతింటుందని అన్నారు. పేదోడిపై పెను భారాన్ని మోపుతూ రాక్షస ఆనందం పొందుతుందన్నారు. రూ.400 ఉన్న గ్యాస్ ధరలను కేంద్ర బీజేపీ ప్రభుత రూ.1250 కు తీసుకువచ్చిందని విమర్శించారు. గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హన్మంత్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, చిగుళ్లపల్లి రమేష్, అంజయ్య, బందెల్లి, విజయ్, పరమేష్, తదితరులు ఉన్నారు.

పెంచిన గ్యాస్ రేట్లను వెంటనే తగ్గించాలి

- సీపీఐ శేర్లింగంపల్లి మండల కార్యదర్శి రామకృష్ణ

నవతెలంగాణ-మియాపూర్

పెంచిన గ్యాస్ రేట్లను వెంటనే తగ్గించాలని సీపీఐ శేర్లింగంపల్లి మండల కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. మాదాపూర్ డివిజన్‌లోని ఇజ్జత్‌నగర్ హొండా చౌరస్తాలో సీపీఐ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలన్నారు. పేదలను ప్రధాని మోడీ మోసం చేస్తున్నాడని మండి పడ్డారు. బీజేపీపై సీపీఐ పోరాడుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రయాదవ్, వెంకటస్వామి, ఇజ్జత్‌నగర్ కార్యదర్శి కే ఖాసీం, ఎస్ కొండల్, ఎస్.నరసమ్మ, శ్రీనివాస్, ఏఐవైఎఫ్ గీత, నరసయ్య, దేవేందర్, వెంకటేష్, బాలు, ప్రజానాట్యమండలి కే.సుధాకర్, ఎస్.వాసు, రామస్వామి, గోపి, తలారి అంజి పాల్గొన్నారు.